THE ANDHRA PATRIKA MADRAS.

6 పేజీలు వెల 1 అణా. హాలీ 0-1-2.

గంజాం, కోరాపుటి జిల్లాలను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలి: విజయనగరంసభతీర్మానాలు
—6 వ పేజీ

ఆంధ్రపత్రిక

318472

ఆంధ్ర రాజకీయాల్లో నూతనాధ్యాయం ప్రారంభంకానున్నదని ప్రకాశంగారి ఉద్ఘాటన
—6 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 320 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారము 23-2-1953

రాష్ట్రపతి రాజెన్‌బాబుకు చెన్నపురి ఘన స్వాగతం



రాజాజీహాల్లో బహిరంగ స్వాగతమునకు కృతజ్ఞత తెలుపుతున్న ప్రెసిడెంట్ ప్రసాద్.



రాజాజీహాల్లో బహిరంగ స్వాగతము స్వీకరించుటకు వస్తున్న ప్రెసిడెంటు ప్రసాద్, ముఖ్యమంత్రి, గవర్నరు శ్రీ ప్రకాశ.



రాజాజీహాలువద్ద గూర్ఖాదళం సైనికాభివందనం స్వీకరిస్తున్న ప్రెసిడెంటు ప్రసాద్.

రాజాజీహాలులోని ప్రజలముందికి కలవు తీసుకొని వెళుతున్న రాజేంద్ర ప్రసాద్.

దక్షిణాపథ పర్యటనలో రాక

రాజాజీహాలులో ప్రత్యేక సమ్మానం: దారి పొడుగునా ప్రజల జయజయధ్వానాలు

మద్రాసు, ఫిబ్రవరి 22: భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు బంధుమిత్ర పరివారంతో దక్షిణదేశ యాత్ర చేస్తూ ప్రత్యేక రైలులో ఈ ఉదయం 8 గం. లకు ఎగ్మూరు స్టేషనులో దిగినపుడు, వారికి, మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ, మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారలు హృదయ పూర్వక స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతులం గావించారు. వారిరాక ఆంతరంగికంగా ఉంచినందున, బహిరంగ స్వాగతోత్సవం రాజాజీహాలులో ఏర్పాటైనందున, అధ్యక్షులు, గవర్నరు సహితంగా కారులో రాజలాంఛనాలతో ఊరేగింపులో, ప్రజల జయజయ హర్షధ్వానములు ముకుళిత హస్తులై చిరునవ్వుతో స్వీకరిస్తూ సభాస్థలికి విచ్చేశారు. అచ్చట బహిఃప్రాంగణంలో గుర్ఖాదళ సైనికాభివందనాన్ని స్వీకరించి గవర్నరు, ముఖ్యమంత్రి ముందుదారిచూపగా రాజాజీహాలులో ప్రత్యేకాలంకృతమైన వేదికపైకి అరుదెంచారు.

అధ్యక్షులు పురప్రముఖుల పరిచయ భాగ్యానికి తమ వంతో పాతిశేయములను వెల్లడిస్తూ, దక్షిణదేశ యాత్రలో తాము తెలుసుకొన్నదంతో కలదనీ, ఇక తామిక్కడ ఉండే రెండుమూడు రోజుల్లో ఇంకా తెలుసుకొనున్నామనీ తెలియచేశారు.

రాక; ఊరేగింపు

అధ్యక్షులకు కారుకై ఎగ్మూరు స్టేషను చక్కగా త్రివర్ణపతాక తోరణాలతో అలంకరింపబడింది. పైనిలువులు, పోలీసు బందోబస్తు చేయబడినది. రాష్ట్ర ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఉదయం 7½ గంటలకల్లా ఎగ్మూరు స్టేషనుకు వచ్చి ఏర్పాట్లను చూశారు. అధ్యక్షుని రాకకుపూర్వం పైలట్ స్పెషల్ వచ్చింది. 7-55 కల్లా అధ్యక్షులకు స్వాగతమిచ్చేందుకు మద్రాసు గవర్నరువచ్చారు. 8 గం ల కల్లా అధ్యక్షునిబండి ఎగ్మూరు స్టేషను చేరినది. చాలదూరంనుంచి చారిపాడ పురా పౌరులు అధ్యక్షుని బండిని చూసి అద్భుతచ్చట జయజయధ్వానాలు చేశారు. అధ్యక్షులు ఎగ్మూరులో పకుటుంబసపరివారంతో చిదంబరం నుంచి బండిదిగగానే గవర్నరు, ముఖ్యమంత్రులు ఎదుర్కోలు చేశారు. పరస్పరము కరచాలనము మెంబరించుకొని, కుశలసంప్రశ్న శాలించుకున్నారు. గవర్నరు, ముఖ్యమంత్రి అధ్యక్షులకు పుష్పగుచ్ఛాలను సమర్పించారు. అప్పటి గవర్నరు, ముఖ్యమంత్రులతో అధ్యక్షులు స్టేషను బయటకువచ్చి అధ్యక్షులు, గవర్నరు గవర్నరుగారి కారులోను, ముఖ్యమంత్రి వారి కారులోను ఆసీనులయారు. అచుట్టుప్రక్కల దూరంగా చేరిన జనసమూహాలు అధ్యక్షులకు జయజయ ధ్వానాలు చేయగా అధ్యక్షులు చేయెత్తి నమస్కరించి తమ ఆదరాన్ని వ్యక్తం చేశారు. ముందు పైలట్ కారు తిర్వాతి రాజగోపాలాచారిగారి కారు ఆపై ఆరుమోటారుసైకిళ్లు, అధ్యక్షుల కారు, తిర్వాత ఆరు మోటారుసైకిళ్లు, పద్నలికారు, ఆపైన 12 గురు మంచి కృపాణధారులైన అశ్వికదళ సైనికులు, ఇతర రక్షకభటదళోద్యోగులు ఊరేగింపుతో కదుండదు-ఇన్-చీఫ్ రోడ్డు, పూనమలి హైరోడ్డు, స్టాన్లీవంతెన, కాడీగార్డులైన్లు మీదుగా రాజాజీ హాలును చేరారు.

దారిపొడుగునా ప్రజలు జయ జయధ్వానాలు చేశారు. రాజాజీహాలు వెలుపలమాత్రం పెరియార్ రోడ్డువైపు ద్రవిడకజగం నాయకులు ఇ. వి. రామస్వామినాయకరు, విడుదల పత్రిక సంపాదకులు గురు స్వామి గారలు 'ఆంధ్రరాజధాని మద్రాసులో ఉండరాదు' 'తిమళనాడు తిమళులదే' అనే నినాదాలుగల పలకలతో ప్రదర్శనం చేశారు. 8 గంటలకే పురప్రముఖులు అధ్యక్షులకు స్వాగతమివ్వ రాజాజీ హాలుకు చేరుగుని వారివారి స్థానాల్లో కూర్చున్నారు.

రాజాజీహాలు ఉత్సవం

అధ్యక్షుల కారు రాజాజీ హాలు ప్రాంగణం చేరినవెంటనే అదట చేరిన సైనికదళ బ్యాండుమేళం జనగణమన గీతాలాపనతో స్వాగతమిచ్చినది. అధ్యక్షులు కారుదిగి అద్భుత చేరిన గూర్ఖాదళంవారి స్వాగతశిక్షణ వందనాన్ని స్వీకరించారు. గవర్నరు, అధ్యక్షుల కార్యదర్శులు, ముఖ్యమంత్రి, గవర్నరుముందు నడుచుగా అధ్యక్షులు రాజాజీహాలు మెట్లెక్కి హాలులో ప్రవేశించేసరికి సభాసదులంతా నిశ్శబ్దంగా అధ్యక్షులు గౌరవార్థం నిలబడ్డారు. విద్యుద్దీపాలతోను, త్రివర్ణపతాకాలతోను, లతాగుచ్ఛాలతోను, అలంకరింపబడిన హాలుమధ్య నుంచి అధ్యక్షులు మూడిగా రమ్యాలంకృతమైన వేదికపైకి చేరి సభాసదుల వందనములకు ప్రత్యభివందన మొనరించి తమ స్థానంలో ఆసీనులయ్యారు. గవర్నరు దక్షిణపార్శ్వాన, ముఖ్యమంత్రి వామపార్శ్వాన ఆసీనులయ్యారు.

జాతీయగీతం 'జనగణమన' సైనిక బ్యాండు మేళం ఆలాపించగా అధ్యక్షులు, సభాసదులూ భక్తిప్రపత్తులతో నిలబడ్డారు. అనంతరం అధ్యక్షులు ఎల్లపురప్రముఖులతో పరిచయానికని ముందుకు వచ్చి నిలబడ్డారు. వారికి గవర్నరు, ముఖ్యమంత్రి, ప్రధానన్యాయమూర్తి, ప్రధానకార్యదర్శి, ప్రముఖులను, మంత్రులను, న్యాయమూర్తులను ప్రభుత్వోద్యోగులను, పురప్రముఖులను పరిచయం చేశారు. స్వీకరు శివషణ్ముగంపిళ్లై, ప్రధాన న్యాయమూర్తి పాకాలవెంకట రాజమన్నార్, కాన్సులు అధ్యక్షులు డా॥ పి. వి. రెడ్డియార్, భారతి ప్రభుత్వ విమానదళ సర్వసేనాని గిల్బ్సగారలు ప్రత్యేకమన్ని పరిచయం చేయబడ్డారు వారితో అధ్యక్షులు కరచాలన మొనర్చారు.

తిర్వాతి ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు మంత్రులు ఎ. బి. షెట్టి, పి. సుబ్రహ్మణ్యం, కత్తెవంకటస్వామి నాయుడు, పాలు రంగారెడ్డి, ఎం. సి. పళనిస్వామి గౌండర్, డా॥ ముల్లపరపు వెంకటకృష్ణరావు, రాయదుర్గం వాగన్నగౌడర్, నాయకంటి శంకరరెడ్డి, మాణిక్యవేలనాయకర్, పట్టికృష్ణనాయర్, రామ్నాడు రాజాగారలను పరిచయం చేశారు ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారుగారు న్యాయమూర్తులు ప్రతిపాటి సత్యనారాయణ, బషీద్ అహ్మద్ సయ్యద్, చంద్రారెడ్డి, కోకాసుబ్బారావు ప్రభృతులను, పర్ ఎస్. వరదాచారిగారలను పరిచయం చేశారు. తిర్వాతి రుక్మిణీదేవి, మొహమ్మదుమన్, భాస్కరరావు నాయుడు, మేయరు, రెవెన్యూబోర్డు సభ్యులు, పర్ ఎస్. వి రామమూర్తి, ప్రభుత్వశాఖల కార్యదర్శులు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు పంజేపల్లి, నగరంలోని వివిధదేశ రాయబారవర్గ ప్రతినిధులు, పూర్వమంత్రులు భక్తవత్సలం, కె. పెరుమాళ్‌స్వామిరెడ్డి, టి. పరమేశ్వరన్, ఇతర ప్రభుత్వోద్యోగులు పరిచయం చేయబడ్డారు. కాన్సిలు సభ్యులు మూగంటి సీతారామదాసు మున్నగువారు స్వాగతమిచ్చిన వారిలో ఉన్నారు.

అధ్యక్షుల కృతజ్ఞత

పరిచయానంతరం అధ్యక్షులు సభాసదులకు పునఃనమస్కరించి యిట్లా చెప్పారు:- "రైలుదిగడంతోనే మీ అందరి పరిచయభాగ్యం కాకతళగడం కాకాంతో సంతోషాన్ని చేకూర్చింది. గతవారంరోజుల్లో దక్షిణదేశంలో సంచారం చేసి నేను యెంతో తెలుసు

(3 వ పేజీ చూడుడు)

ఆంధ్రరాష్ట్ర సమస్యపై రాష్ట్రపతి ఇష్టాగోష్ఠి?

గవర్నర్, ముఖ్యమంత్రులతో సమాలోచన

మద్రాసు, ఫిబ్రవరి 22: భారత రిపబ్లికు అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదు ఇవ్వాళ మధ్యాహ్నం 11 గంటలనుండి 11-30 వరకు గిండీ రాజ్‌భవనంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి తదితర మంత్రులతో ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. ఇతర విషయాలతో పాటు ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యలుకూడ చర్చకువచ్చినట్లు తెలుస్తున్నది. అధ్యక్షుడు మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశాతోకూడ ఆంధ్రరాష్ట్ర స్థాపన సమస్యలు గురించి చర్చించినట్లు కూడ తెలియవస్తున్నది.

తరువాత హిందూ పత్రికా సంపాదకుడు శ్రీ శ్రీనివాసన్, డాక్టర్ పి. సుబ్బరాయన్, ప్రస్తుతము మద్రాసులోవున్న ఆస్ట్రేలియా పత్రికాప్రతినిధివర్గం అధ్యక్షుని చూశారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ కీ॥ శే॥ యస్. జి. గోపాలస్వామి అయ్యంగారి ఇంటికివెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించి వచ్చారు.

రాష్ట్రపతితో మొసలికంటి తిరుమలరావుగారి చర్చ

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ గారిని గిండీ రాజ్‌భవనంలో మూచి 12-30 నుండి 1 గం వరకు ఆంధ్రరాష్ట్ర స్థాపనకు సంబంధించిన తాత్కాలిక రాజధాని యేర్పాటు మొదలగు విషయాలనుగురించి చర్చించారు.

దేశదారిద్ర్యం మాయ మంత్రాలతో తీరదు; కష్టపడిపనిచేయడమే మార్గం

ప్రధాని నెహ్రూ ఉద్బోధ: దామోదరలోయ ప్రాజెక్టు తిలేయా ఆనకట్టకు ప్రారంభోత్సవం

"వరుణ దేవుని కటాక్షానికై నిరీక్షణ అనవసరం"

తిలేయా, (దామోదరలోయ) ఫిబ్రవరి 20: "దామోదర లోయలోను, నదీలోయ ప్రాజెక్టులు నిర్మించబడుతున్న యింకా యితర స్థలాలలోను, మనం చిరకాలంగా కలలుగన్న నవభారతం మూర్తివంతమై అవతరిస్తోంది. కోటాను కోట్ల భారతీయులు దేనికొరకై తమ రక్తాన్ని అశ్రువులను ధారపోసిరో ఆ లక్ష్యం క్రమేపీ సాఫల్యానికి వస్తోంది." అని ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఈ అపరాహ్నం యిక్కడ తిలేయా ఆనకట్టకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

ఈ ఆనకట్టను దామోదర లోయ ప్రజల యోగక్షేమాలకు తాను అంకితం చేస్తున్నానని అంటూ, దారిద్ర్యం మీద నిర్వ్యాపారత్వం మీద ప్రభుత్వం బ్రహ్మాండమైన యుద్ధం ప్రారంభించిందనీ, ఈ నదీలోయ ప్రాజెక్టుల వల్ల పాడు సౌకర్యాలే కాక జాతపగులకు కుటీర పరిశ్రమల నిర్వహణకు విద్యుచ్ఛక్తి కూడా లభించగలదనీ అన్నారు.

మన రైతులు యిక మీదట దీనదృష్టులతో వరుణదేవుడి కటాక్షంకోసం ఆకాశంవంక చూడనవసరం లేదు. ప్రకృతి యిక తన యిష్టంవచ్చినట్లుగా కాక మన యిష్టంవచ్చినట్లు మెలగవలసి వుంటుంది.

దురారోహ అయిన దామోదర నదిని అడ్డుకట్టి మలిపి చేయడానికి ఈ ఆనకట్ట మొదటి మెట్టు. సామాన్య ప్రజల యోగక్షేమాలకై ప్రకృతి శక్తులను వినియోగించడానికి దేశం అంతటా కృషిజరుగుతోంది. చౌకగా విరివిగా విద్యుచ్ఛక్తి సమకూర్చి చేయడానికి దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధికి తేవడానికి ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపకరిస్తాయి.

భారతదేశం అతి ప్రాచీనమైన దేశం. మనకు జాతపత్రపు అక్షరాలా అపారమైన పూర్వార్జిత ఖ్యాతితోపాటు మితిలేని దారిద్ర్యం కూడా సంక్రమించింది. ఈ దారిద్ర్యం మాయ మంత్రాలతో మాటలతో తీరేది కాదు. మనం అంతా సుఖ సౌభాగ్యాలు అనుభవించాలంటే, కష్టపడి పని చేయటం నేర్చుకోవాలి.

దేశ సౌభాగ్యాన్ని వృద్ధిచేసి అది అందరికీ సమంగా పంపకం అయ్యేటట్టు చూడాలి. ఈ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను తయారు చేసింది. ప్రజలు ఈ ప్రణాళికను సక్రమంగా నిర్వహించేటట్టయితే మన తలపెట్టిన కార్యాలు సర్వం మనకు త్వరలో అనుభూతికి వస్తాయి.

ఈ అన్నిటికన్నా ప్రజలు గాంధీజీ బోధనలను ఆదరించటం అనేది చాలా ముఖ్యం, ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం అనే విచక్షణలేకుండా హిందూముస్లిం అనే భేదం లేకుండా ప్రజలంతా ఏకోదరులుగా వ్యవహరించటం అలవరచుకోవాలి."

దేశాన్ని ఆహార విషయంలో స్వయంపోషకం చేయవలసిన ఆవశ్యకతనుగూర్చి హెచ్చరిస్తూ, విదేశాలను తిండి కోసం యాచించటంకన్నా హేయమైన విషయం మరొకటి వుండబోదనీ, ఈ దుర్గతిని త్వరలో నివారించుకోవడానికి ప్రభుత్వం అధికాహారోత్పత్తికై తీవ్రంగా కృషి చేస్తున్నదనీ, పండిట్ నెహ్రూ అన్నారు.

అభివృద్ధి ప్రణాళికల నిర్వహణలో విదేశ సాంకేతిక నిపుణులసహాయాన్ని స్వీకరించటంవల్ల వచ్చిన నష్టమేమీ లేదనీ ఈ ఆనకట్టలూ ఈ యంత్రాగారాలూ అమెరికన్లే నిర్మించినా, భారతీయులే నిర్మించినా, అవి భారతీయుల ఆస్తేగాని ఇతరుల సొమ్ము ఎంత మాత్రం కాదనీ పండిట్ నెహ్రూ స్పష్టం చేశారు.

దామోదరలోయలో నివసించే ప్రజలకేకాక యావద్భారత ప్రజానీకానికి ఈరోజు ఒక మహాపర్వదినం.

భారతీయుల హృదయాలలో ఈ తిలేయా గ్రామం చిరస్మరణీయంగా నిలిచిపోతుంది."

తిలేయా ఆనకట్ట, బొకారో విద్యుచ్ఛక్తి యంత్రాగారల నిర్మాణంతో దామోదర నదీలోయ ప్రాజెక్టులో ప్రథమఘట్టం పూర్తిఅయింది. తిలేయా ఆనకట్టవల్ల 99,000 ఎకరాల భూమి పారుకు వస్తుంది;

పారియారా 2,277,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. బొకారో విద్యుచ్ఛక్తి యంత్రాగారం వల్ల క్రమంగా 200,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని తెలుస్తున్నది. తిలేయా బొకారోల ప్రారంభోత్సవానికి బిహారు, పశ్చిమ బెంగాలు మంత్రులు, బీహారుగవర్నరు దివాకర్ గారు హాజరయారు మూడు మూలకు గ్రామాలనుంచి వేలాదిగా జనం ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చారు

దామోదరలోయ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎన్. ముఖర్జీగారు ప్రసంగిస్తూ, దేశం యొక్క భాగ్యాకాలన్నిటికీ పండిట్ నెహ్రూయే పజేపమైన చిహ్నమనీ, ఈ దామోదర లోయ ప్రాజెక్టు 1948 లో అంకురార్పణ జరిగి 1948 లో పనులారంభం ప్రారంభించబడ్డాయనీ అన్నారు.

పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్‌గారు ఈ ప్రాజెక్టు నిర్మాతలే భావిభారత భాగ్యవిధాతలనీ, బీహారు ముఖ్యమంత్రి డా॥ శ్రీ కృష్ణసింహాగారు ఈ ప్రాజెక్టువల్ల యిక్కడ కార్మికులకేమి రైతాంగానికేమి కలిగేలాభం అనేయనుని ప్రసంగించారు.

సుడాన్ ఎన్నికల పర్యవేక్షణ: సుకుమార్ సేన్ అధ్యక్షుడు

కైరో, ఫిబ్రవరి 21: సుడాన్ ప్రథమ పార్లమెంటు ఎన్నికలపై పర్యవేక్షణ జరిపే అంతర్జాతీయ సంఘానికి అధ్యక్షుడుగా భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్ నియమించబడ్డారు.

ముగ్గురు సూడానీయులు, ఒక్క తూర్పిషన్, ఒక్కబ్రిటన్, ఒక్క అమెరికన్‌లతో ఏర్పడే సంఘానికి ఒక భారతీయుడు అధ్యక్షత వహించాలని బ్రిటన్, తూర్పిషులు నిర్ణయించి, దానికి ఒకరిని నియమించవలసిందిగా ఇండియాను కోరినవి భారతప్రభుత్వం సేన్‌గారిని నియమించిందని భారతరాయబారి సర్దార్ ఖేడ్కర్ నేడు తూర్పు విదేశాంగమంత్రి పాషాకి తెలియజేశారు.

మద్రాసు కలకత్తా రైలుమార్గాన్ని కాకినాడ మీదుగా మార్చాలని పుసరభ్యర్థన

నల్గొండ జిల్లాలో రైలుదార్ల నిర్మాణం ప్రారంభించాలని విజ్ఞప్తి

స్టేట్స్‌కౌన్సిల్‌లో రైల్వే బడ్జెట్‌పై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: రైల్వేల ఆర్థిక పరిస్థితి విషయమై భీతావహానికి ఎట్టి కారణమూ లేదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ నేడు స్టేట్స్‌కౌన్సిలు సభలో బడ్జెట్ చర్చ సమయంలో హామీ యిచ్చారు.

వెనుకబడివున్న ప్రాంతాల్లో రైలుమార్గాలు వేసి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నేటి చర్చలో చాలామంది సభ్యులు కోరారు కలకత్తా - మద్రాసు రైలు మార్గమును కాకినాడ మీదుగా నడపాలని శ్రీ పైడా వెంకటనారాయణగారు కోరారు

హైదరాబాదులో నిజల్గొండజిల్లాలో రైలుదార్ల నిర్మాణం ప్రారంభించాలని శ్రీ డి. డి. ఇటాలియా (కాంగ్రెస్ సభ్యుడు) కోరారు

రైల్వేశిబ్బంది మూడవ తరగతి ప్రయాణీకులకు మానవులకు చూపదగిన గౌరవ మర్యాదలు చూపాలని పండిత కుంజ్రూగారు హెచ్చరించారు

రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు సోమవారం నాడు చర్చకు సమాధానమిస్తారు.

డిప్యూటీ చైర్మన్ శ్రీ కృష్ణమూర్తి రావు అంగీకరించారు. ఈ సూచనను కమ్యూనిస్టు నాయకుడు నిరాకరించిన పార్టీవారితో వెళ్లిపోయారు.

అటు తిరువాతి ఇతర ప్రతిపక్షపార్టీ నాయకులు, డిప్యూటీ ఛీఫ్‌విప్పు సమాలోచనలు జరిపారు. కమ్యూనిస్టు సభ్యులు సభకు తిరిగి వచ్చారు. మరోగంట చర్చ సాగిందడానికి, ఒక్కొక్క సభ్యునికి 15 నిమిషాలు యివ్వడానికి తిరువాతి సభవారు నిర్ణయించారు.

ఉపయోగించడం లేదని, ఇందుకు సంతాపం తెలిపేమాటఒక్కటిగూడా మంత్రి పలకడంలేదని అన్నారు

శ్రీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనీ, రైళ్లలో ఆహార పదార్థాల సరఫరాను అజమాయిషీ చేయడానికి శ్రీల సంఘాలను యేర్పరచాలని డా॥ సీతాపరమానంద (కా. మధ్యప్రదేశ్) కోరింది

కలకత్తా-మద్రాసు మెయిన్ లైనును కాకినాడ మీదుగా నడపాలని శ్రీ పైడా వెంకట నారాయణగారు (మద్రాసు ప్రజాసోషలిస్టు) కోరారు.

నల్గొండజిల్లాలో రైల్వే లైన్లను నిర్మించాలని హైదరాబాదు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. డి. ఇటాలియా అన్నారు.

శ్రీ కే. ఎల్. నరసింహం (కమ్యూనిస్టు మద్రాసు) ఇలా అన్నారు కార్మికులు మున్నగువారిని స్వప్రయోజనానికి ఉపయోగించు కొంటు న్న ప్రభుత్వసంస్థ బడ్జెటిది. రైల్వే ఉద్యోగుల పరిస్థితులు చాలా అసంతృప్తికరంగా వున్నాయి. వారిలో జబ్బులు హెచ్చుతున్నాయి. ఒరిస్సా కమ్యూనిస్టు సభ్యుడు రైల్వేబర్గీ కరణాన్ని విమర్శించారు.

యథేచ్ఛగా ప్రయాణం చేసే టికెట్లన్నవి 15 రోజులనుండి 30 రోజులకు పెంచాలని, ముందటితరగతికి గూడా ఈపొదుపుకార్యాన్ని వర్తింపజేయాలని శ్రీహన్నానాగారు (కా. ఉత్తర ప్రదేశ్) కోరారు. ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడుతూ తమ ప్రదేశాలకు రైళ్లు వేయాలని కోరారు.

వెనుకబడివున్న ప్రాంతాల విషయమై శ్రద్ధవహించాలని శ్రీ కె. నూర్యనారాయణ (ప్రజా సోషలిస్టు మద్రాసు) కోరారు.

మొదటి తరగతిని రద్దుచేసినందుకు శ్రీసుందరయ్యగారు సంతోషం వెలిబుచ్చారు. కొద్దిదూరంవెళ్ళే ప్రయాణీకులకు లోకల్ ట్రెయిన్లను నడిపినట్లయితే మూడవ తరగతి ప్రయాణీకుల కష్టాలు తొలగుతవి. రైళ్ళపయిన్నాయికుక్కల పెట్టెలు తీసివేయాలి. ఇవి నీతిని గూర్చి విచారించడానికి పార్లమెంటరీ కమిటీని యేర్పరచడం సంతోషదాయకమే, కాని ఈ కమిటీ పార్టీలు మన్నకు చిన్న ఖర్చుల బందినొండికి వాటి మంత్రి సేగాకు పెద్ద ఉద్యోగుల బందగొండి తనాన్ని గూర్చి గూడా విచారించాలి. ప్రభుత్వ ఆర్థిక విధానం మారినప్పుడే రైల్వే ఆదాయాలు హెచ్చుతవి' అని శ్రీ సుందరయ్యగారు అన్నారు.

హైదరాబాదులో జాగీర్దారీల రద్దువల్ల నిరుద్యోగులైన కార్మికులను కొత్త రైల్వే విభాగంలో ప్రవేశ పుట్టాలని కోరడా జాదాయాబిప్పు (హై. కా.) అన్నారు.

కమ్యూనిస్టుల వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: రైల్వే బడ్జెటు చర్చలో సభ్యుల ఉపన్యాసాలకు 10 నిమిషాలు మాత్రమే యిచ్చినందుకు అసమ్మతి తెలుపుతూ కాన్సిల్ ఆఫ్ స్టేట్సు కమ్యూనిస్టు సభ్యులు సభనుండి వెళ్లిపోయారు. వారు వెళ్లిపోగానే సభవారు వారి కోర్కెను మన్నించడం వల్ల త్వరలోనే వారు సభలోనికి తిరిగి వచ్చారు. సభ్యుల ఉపన్యాసాలకు 15 నిమిషాలు అవధిచేర్పరిచి మరోగంట చర్చ జరపడానికి సభవారు నిశ్చయించారు.

ఎక్కువమంది సభ్యులు చర్చలో పాల్గొనడానికిగాను రైల్వే మంత్రి సోమవారంనాడు సమాధానం చెప్పరాదని, ఒక్కొక్క సభ్యుడు 5 నిమిషాలు మాత్రమే మాట్లాడాలని అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ ప్రకటించారు.

ప్రతిపక్షవర్గ సభ్యులు అసమ్మతి తెలిపారు. మాట్లాడాల్సిందని మేజర్ జనరల్ హోతేసు (బామీ కే డీ) కోరగా ఆయన నిరాకరించారు. కాంగ్రెస్ సభ్యుడు కైలాస్ బిహారీలాల్ గూడా పోతేయార్గం అనుసరించాడు.

ప్రతిపక్షవర్గ సభ్యులకు పదినిమిషాలు, కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారికి 15 నిమిషాలు యివ్వ అన్నదు అధ్యక్షుడు సభలోనున్న

పెన్సిలిన్ ప్రదాత ఫ్లెమింగ్

క్రీడాభిలాష:

కాలినడకలో బహుమతి

మద్రాసు, ఫిబ్రవరి 21: పెన్సిలిన్ మందును కనిపెట్టి నోబెల్ బహుమతిని పొందిన ప్రఖ్యాత బ్రిటిషు శాస్త్రజ్ఞుడు సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ తాను క్రీడారంగంలో కూడా తళుక్కున తీసిందే లేదని నిరూపించుకున్నాడు. ఈవేళ సాయంత్రం మద్రాసు మెడికల్ కాలేజి అటలపోటీలకు ఆయన అధ్యక్షత వహించబోతే కాక, స్వయంగా పాల్గొన్నారు

55 సం॥ లకు పైబడ్డవాళ్లు పాల్గొన్న నడక పందెంలో 72 సంవత్సరాల ఫ్లెమింగ్ మూడవవారుగా వచ్చి బహుమతిని సాధించాడు. ఈ పోటీలో మద్రాసు ఆరోగ్యమంత్రి ఎ. వి. శెట్టిగారు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతినిధి డా॥ పోర్టుమాన్ మొదలైనవారు పాల్గొన్నారు పోర్టుమాన్‌గారు పందెములో ఒక ఘట్టాన్ని పరుగుకట్టి కించుకున్ని, ఆనర్శలను సంపాదించుకున్నారు.

మధ్యప్రదేశ్ గవర్నరు

డా॥ పట్టాభి సీతారామయ్య

మదరాసు ఫిబ్రవరి 22: మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇవ్వాళ మధ్యాహ్నం నాగపూర్ నుండి విమానంలో మదరాసు వచ్చారు మదరాసు గవర్నరు మిలిటరీ సెక్రటరీ శ్రీ కె. కె. దాస్, వంగల్పట్టు జిల్లా కలెక్టరు శ్రీ లోకనాథ మొదలియార్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కుళుమూరన్ ఇతర మంత్రులు విమానాశ్రయమందు మధ్యప్రదేశ్ గవర్నరుకు స్వాగతమిచ్చారు.

పత్రికా ప్రతినిధులకు ఏమైనా చెప్పారా అనగా "ఇప్పుడు ఏమీ లేదన్" డాక్టరుగారు అన్నారు. ఏతత్వాత్తి డాక్టరుగారు అడయార్ లోని తమ బసకు వెళ్ళారు. వారు ఇక్కడి 1 తేదీ వరకు వుంటారు.

మద్రాసు, ఫిబ్రవరి 20: అమెరికా ఫారమ్ చ్యూర్ ఫెడెరేషన్ అంతర్జాతీయ వ్యవసాయశాఖను నిర్వహించే గార్నెల్ గారు సుధాను వచ్చిన సందర్భంలో రాష్ట్రపతిగా సమ్మేళనం పక్షాన ఎం. మునిరెడ్డి ఎం. ఎల్. ఎ. గోగినేని ఉమామహేశ్వర రావు గారులు నిన్న మాచి, వివిధ రైతు సమస్యలను గూర్చి చర్చించారు.

యూనివర్సిటీలు విజ్ఞానశాస్త్రాలు బోధించాలనే సమస్య

తర్జనభర్జనకు ఇది తరుణం కాదని ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ భగవంతంగారి అభిప్రాయం

హైదరాబాదు, ఫిబ్రవరి 20: "నేటితరం యువకులను ఉచితరీతిని తయారు చేసేది విశ్వవిద్యాలయాలే కాబట్టి స్వతంత్ర దేశంలో విశ్వవిద్యాలయాలు స్వతంత్ర ప్రవృత్తి సంపూర్ణంగా కలిగియుండడం చాలా ముఖ్యం" అని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు యస్. భగవంతంగారు నేటి దినం ఇక్కడ ఉస్మానియా ఉపాధ్యాయుల సంఘపు వ్యతీయ వార్షిక సభను ఉద్ఘాటిస్తూ ఉద్ఘాటించారు. డబ్బు ఖర్చు పెడుతున్నంత మాత్రంచేత విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వాలు అజమాయిషీ చేస్తామంటే మాత్రం దేనికి చాలా సుస్పష్టవాటిల్లుతుందని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయాలలో తరిసంతో భావ స్వాతంత్ర్యం ఉండవలె వచ్చారు. ప్రభుత్వాలు అజమాయిషీ వహిస్తే అట్టిది సాధ్యపడదే పడదని చెప్పారు. ఎట్టి వివాదాస్పద విషయం మీదనైనా, తీక్ష్ణ వక్రాలవలనైనా, స్వేచ్ఛగా ధారాళంగా మాట్లాడే స్వాతంత్ర్యం ఉపాధ్యాయులకు ఉండి తీరవలెనన్నారు.

"ప్రస్తుతం విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా ఏ భాష ఉండవలెనని విపరీతమైన వాదోపవాదాలు జరుగుతున్నాయి. నిజానికి విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా ఉండటానికి తగిన శక్తిని, యోగ్యతను భారతదేశంలోని ఏ భాషకూడ సంపాదించియుండలేదు. ప్రారంభ తరగతులలో ప్రాంతీయ భాషలను బోధనా భాషగా మనం అంగీకరింపవచ్చునుగాని విశ్వవిద్యాలయాలస్థితి వేరు. భాష ప్రకటన, విజ్ఞానప్రబోధన ముఖ్యం కాని భాష అంతే ముఖ్యమైంది కాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం శాఖలను స్థందల ఉర్దూ పుస్తకాల అనువాదానికి అవసరంగా బోధెంతో పెట్టింది, కాలమూ ఖర్చు పెట్టింది. ప్రాచ్య దేశాల్లోగాని, పాశ్చాత్య దేశాలలోగాని ఉన్నత విద్యాభ్యాసానికి ఇంగ్లీషే, జర్మన్ భాషయో, రష్యన్ భాషయో అవసరపు భాషగా నేర్చడం శాలా అవసరం. ఏమంటే విజ్ఞాన శాస్త్రాలను గురించిన నిశిష్ట విజ్ఞానమంతా ఆ భాషల్లోనే ఉంది. కాబట్టుకు కాకపోతే భాషను గురించిన కాదు విజ్ఞానాలు ఇప్పుడప్పుడే తీరుణం కాలేదని భావిస్తున్నది" అనికూడ భగవంతంగారు ఉద్ఘాటించారు.

విద్యార్థుల సమ్మెలను గురించి ప్రస్తావిస్తూ, విద్యార్థులు సమ్మెలకు దిగడం జాతికి చాలా ప్రమాదకరమనీ, యజమానులు ఆర్థిస్తున్న జాతాలలో తమ వాటా తమకు న్యాయంగా అందకపోయినప్పుడు ఉత్పత్తిని స్తంభింపజేయడానికి పాటుపడ్డం తమ సమ్మె పద్ధతి అవలంబిస్తూ వుండడం నిజమేకాని, విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల సమ్మెలకు దిగడానికి అటువంటి అవసరం గాని, అటువంటి పరిస్థితులు గాని లేవనీ ఆయన చెప్పారు.

ఈ సభకు ఆర్. పద్మనాభయ్యగారు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ. వెంకటనారాయణగారు ఉపాధ్యక్షులకి వార్షిక కార్యాల నివేదిక. సి. వి. రాజగోపాల్ గారి వందన సమర్పణంతో సభ ముగిసింది.

తీర్థయాత్రలు

ఈ సభవారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పెత్తనాన్ని కేంద్రానికి అప్పగించుటను గట్టిగా అధిక్షేపిస్తూ ఒక తీర్మానం చేశారు ప్రాంతీయ భాషల అభివృద్ధి ఇందువల్లభాగా దెబ్బతింటుందనీ, పరిమత్తు సర్వతంత్రస్వతంత్ర ప్రతిపత్తికి భంగమేర్పడుతుందనీ, జాతీయభాషను వ్యాప్తి చేయవలసు కొంటే, కొత్తగా ఒకహిందీకళాశాలపెట్టి కేంద్రప్రభుత్వ ఆశయాన్ని సులభంగా సాధించవచ్చునని అందులో సభవారు నిశ్చయించారు. హైదరాబాదు, సికింద్రాబాదుల్లోని పాయంకాల కళాశాలలు జయప్రదంగానే జరుగుతుండడంబట్టి సమర్థుడే కళాశాలలో ప్రాచ్యుయేట్ తరగతులనూ, జిల్లా కళాశాలల్లో ఇంటర్మీడియెట్ పాయంకాలపు తరగతులనూ ప్రారంభించి నడపవలెనని కోరుతూ తీర్మానం చేశారు.

చైనాకు కీలక సామగ్రి రవాణాపై ఆంక్ష

వచ్చే సమావేశంలో ఐక్యరాజ్యసమితి విధించవచ్చునని పియర్సన్ సూచన

ఐక్యరాజ్య కార్యాలయం, ఫిబ్రవరి 21: ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడున్ను, కెనడా విదేశాంగసంత్రీ అయిన లెస్టర్ పియర్సన్ ఈవేళ యిక్కడి రేడియోలో ప్రసంగిస్తూ, చైనాకు విదేశాలేవీ కీలక వస్తుసామగ్రి ఎగుమతి చేయకూడదని వచ్చే సమావేశంలో జనరల్ అసెంబ్లీ ఆంక్ష విధించవచ్చునని సూచించాడు. ఐక్యరాజ్య సమితి కార్యాలయం గూఢచారులలోను దేశద్రోహులలోను నిండివున్నదనే ఆరోపణను ఆయన నిరాకరించాడు. కొరియాను గూర్చి ముందు ముందు జరిగే చర్చలన్నిటికీ భారతదేశం శీర్షాసనమే ప్రాతిపదికగా వుండాలని సూచిస్తూ ఆయన వ్యక్తపరచేశాడు

చైనాపైనాకా దిగ్బంధం విధించవలసిందిగా కోరుతూ అమెరికా వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో తీర్మానం ప్రతిపాదించవచ్చునని అన్నారో అల్ల క్రితం ఆగుబ్బుగా వదంతులు బయలుదేరాయి; కాని ఏకారణం చేతనో అక్షరదంతుళ్లు యిప్పుడుమాత్రం తిరిగి సమసిపోయాయి. అమెరికా కొరియా విషయమై తొలుగా అసలు ఎట్టి తీర్మానమూ ప్రతిపాదించక పోతేవచ్చునని, ఒక వేళ ప్రతిపాదించినా ప్రారంభదశలో సూత్రం ప్రతిపాదించవచ్చనీ ఘనస్థులు అంతా అనుకుంటున్నారు. చైనాకు కీలక వస్తువుల ఎగుమతి నిషేధించడానికి జనరల్ అసెంబ్లీ కచ్చే సమావేశంలో తగిన నిర్ణయ ఏమీ తీసుకోకపోతే వచ్చునని యిక్కడి వర్గ సూత్రం గా అభిప్రాయ పడుతున్నారు.

"కొరియా సమస్యా పరిష్కారానికి తొలుతు కొత్త ప్రతిపాదనలేవీ తీసుకురాలేదని భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ గత శుక్రవారంనాడు ప్రకటించింది. ఇతర దేశాల ప్రతినిధివర్గాలలో సంప్రతింపులు జరిపినప్రయోజనం ఏమీ లేదు, ఇండియా తొలుతనుండి అవలంబించినదే విధానాన్ని నిర్ణయించుకుంటుందని ఆమె వ్యక్తం చేసింది.

వివిధ దేశాల ప్రతినిధివర్గాల నాయకులు సోమవారం లోపల యిక్కడికి చేరుకుంటారు. సమావేశం మంగళవారంనాడు ప్రారంభం అవుతుంది. అంతోనీ ఈడెన్ మార్షిమెల రెండోవారానికి గానిన్యూయార్కు చేరుతారు.

కొరియా సమస్యా పరిష్కారానికి భారత ప్రభుత్వం వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో కొత్త ప్రతిపాదనలు దాఖలు చేయబోయేట్లు, ఇటు పెకింగు ఢిల్లీల మధ్య, అటు మాస్కోలోని భారతీయ రాయబార మిషన్ మాస్ట్ ఫ్లాటిన్‌ల మధ్య ఈ విషయమై చర్చలు జరిగినట్లూ తెలిసి వచ్చిన కొన్ని వార్తలవల్ల విశ్వసనీయంగా తెలుస్తున్నది.

యు. పి. బడ్జెట్‌లో నీటితీరువ హెచ్చింపు

బొంబాయిలో కొత్తపన్నులు లేవు

లక్నో, ఫిబ్రవరి 21: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాదినుంచీ రాష్ట్రమంతటా నీటి తీరువను రూపాయికి అర్ధరూపాయ పెంచటానికి నిశ్చయించిందనీ, రాష్ట్రమంతటా తీరువపన్నులు సమానంగా రూపొందేట్లు చేయ ప్రయత్నిస్తున్నదనీ ఆర్థికమంత్రి శ్రీ హర్దీత్ సింగ్ ఇబ్రహీం నేడు శాసనసభలో కొత్త బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ప్రకటించారు. 1946 నుంచీ ఈ రాష్ట్రంలో నీటి తీరువ పెంచటం ఇది మూడవసారి. గ్రామీణప్రజలకు పెంచుకూడాలలోనూ కలిసి తీరువ కనుగట్టి కానికి రెట్టింపు చేయబడింది.

ఇక కాగా కొన్ని వరుసలమీద అమ్మకం పన్ను రేట్లనుకూడా ప్రభుత్వం పెంచవలసి వస్తుందనీ, జీతమంతటిలోనూ ఇక్కడ రేట్లు చాలా తక్కువగా ఉన్నవనీ ఆయన తెలియజేశారు

కొత్తపన్నులు లేనిబొంబై బడ్జెట్

ఈ సభలో బొంబాయి ఆర్థికమంత్రి శ్రీ కనవధికు కొత్త బడ్జెట్‌ను ప్రతిపాదించారు 67, 68, 58, 000 ఆదాయం 67,76,09,000 ఖర్చులతో 749 కోట్ల మిగులుదలలో ఉన్న ఈ బడ్జెట్‌లో కొత్తపన్ను లేనేలేవు.

రెడ్‌క్రాస్‌సంఘ సమావేశం

కాకినాడపల్లిగూడెం, ఫిబ్రవరి 18: పశ్చిమగోదావరి జిల్లా సీనియరు డిప్యూటీసూపర్నెంటు యిన్‌స్పెక్టర్లు రెడ్‌క్రాస్‌సంఘ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించారు. శ్రీ సి. ఎల్. నారాయణరావు స్కౌట్ అండ్ గైడ్ అసోసియేషను గురించి ప్రసంగించారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ ఇన్‌స్పెక్టర్లు స్కౌట్ అండ్ రెడ్‌క్రాస్ కమిటీలను నిరిపి కాగా దోర్చవలసి కృషి చేయాలని అన్నారు.

పర్షియా పెట్రోలుసమస్య

ప్రధాని మొసాదిక్‌కు కొత్త ప్రతిపాదనలు

టెహరాన్, ఫిబ్రవరి 21: పెట్రోలు సమస్యాపరిష్కారానికిగాను టెహరాన్‌లోని అమెరికన్ రాయబారి లాయ్ హాండర్సన్ విన్నవితిలోనున ప్రధానమంత్రి మొసాదిక్‌కు కొన్ని కొత్త ప్రతిపాదనలను అందజేశారు.

ఈ కొత్త ప్రతిపాదనలను అమెరికా ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఆమోదించాయనీ, క్రిందటి ఆగస్టులో ట్రూమన్ పర్షియా లో ఎదురుకొనగా చేసిన ప్రతిపాదనల కొని సుఖ్యాంశాలు విదేశీ పుత్రాయో అని మూడూ ఈ కొత్త ప్రతిపాదనలలో కూడా ప్రస్తావించబడినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు ఈవేళ బల్లడించేశారు.

ఆ సూత్రాలు ఒకటి నష్టపరిహార సమస్యను అంతర్జాతీయ కోర్టుకు నివేదించాలి

రెండు, పర్షియానుంచి పెట్రోలు కొని నిదేశాలలో అమ్మడానికి చేయబడిన ఏర్పాట్లు.

మూడు, ఇరాన్ ప్రభుత్వానికి చేయబడిన ఆర్థిక సహాయం.

ఈ ప్రతిపాదనలను గురించి ఇరాన్ ప్రధాన మంత్రి మొసాదిక్ ఈ రోజంతా తన అంతరంగిక సలహాదారులతో సంప్రతింపులు జరిపారు.

పర్షియా బ్రిటిష్ ప్రభుత్వాలకుమధ్య ధాన్యంకుదుర్చుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు మొసాదిక్ సలహాదారైన డా॥ మేనాన్ ఈ సంప్రతింపుల అనంతరం ప్రకటించారు. నష్టపరిహారం విషయమై పర్షియాతో అవలంబిస్తున్న బైఖరిని మార్చుకోవడనీ, కాకపోతే పరిహారం చెల్లింపు ఎలా జరగాలో అనే విషయంలో మాత్రం కొంత పట్టుదల పడలించుకోవడానికి సిద్ధంగా వున్నామనీ, అయిన తెలియజేశారు. పెట్రోలుకొనుగోలుకు పంపకానికి హామీదర్శన మాంచించిన కొత్త పద్ధతి పంతొమ్మిదిగా నే వుండనీ, అయితే పెట్రోలు కొద్దిగానైనా కొనాలి అన్నదే ముఖ్యం అని ఆయన పెల్లడించారు.

పర్షియా ప్రభుత్వం తన ప్రత్యుత్తరాన్ని త్వరలోనే అందజేయగలదని, నిజాయితీగల మంత్రి ఫతేమీ ప్రకటించారు.

ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘించి పనిచేశారు ప్రదర్శనలు జరిగినందుకుగాను టెహరాన్‌లో ఈవేళ 100 మందికిపైగా యువకులు అరెస్టు చేయబడ్డారు. ఈ ప్రదర్శనలలో ముఖ్యంగా కమ్యూనిస్టు సంస్థలు పాల్గొన్నాయి అనేమాట్లాడ్డ సాంకేతిక సలహాదారులను పర్షియానుంచి వెళ్లగొట్టాలనివారు నినాదాలు చేశారు.

ఆస్ట్రేలియన్ పత్రికా ప్రతినిధుల రాయబార వర్గం

కెంబుళూరు, ఫిబ్రవరి 21: ఆస్ట్రేలియన్ పత్రికాప్రతినిధుల రాయబార వర్గం నేటిమధ్యాహ్నము యిక్కడికి వచ్చింది. ఈ రాష్ట్రంలో వారు మూడురోజులు వుంటారు.

ఈ రాయబారవర్గ రాయబారు మైసూరు పత్రికారచయితల సంఘంలో ఉపన్యసిస్తూ ఆస్ట్రేలియా ఖండదేశాలసమస్యలు ఒకటేనని, ఉభయ దేశాల పత్రికారచయితలకు ఉండవలసిన సమస్యలను అవకాశాలు చేసుకోవాలని చెప్పి యిలా అన్నారు: మేము యిక్కడికి రావడం మహాభాగ్యంగా భావిస్తున్నాము. భారత పత్రికారచయితలను కలుసుకోవడం విశేషమని మేము ఆశిస్తూవుంటాము పత్రికా రచయితల పరిస్థితులను తెలుసుకోడం మాత్రమేగాక భారతదేశాన్ని గూర్చిగూడా మేము చాలావిషయాలు తెలుసుకోవాలి. త్వరలో యీ దేశంనుంచి ఒక పత్రికారచయితల రాయబారవర్గం ఆస్ట్రేలియా రావాలని మేము వాంఛిస్తున్నాము. ఉభయ దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొల్పటం చేయడానికి యిది తోడ్పడుతుంది. ఉభయ దేశాలను పన్నిహితం చేసే కర్తవ్యం పత్రికా ప్రతినిధులదైన వున్నది.

రాయబారవర్గసభ్యులు హిందుస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ కార్టెలు, డా॥ రామన్ పరిశోధనాలయాన్ని వీక్షించారు.

కడప కర్నూలు కాల్వవిస్తృతివల్ల ప్రయోజనం అనుమానాస్పదం

కడపలో మంత్రి రంగారెడ్డిగారి అభిభాషణ

కడప, ఫిబ్రవరి 21: రాయలసీమలో కరువు బాధితులకు సహాయంగా రాష్ట్రప్రభుత్వం డబ్బు విరివిగా ఖర్చు చేస్తున్నప్పటికీ శాంతిభద్రతలు ప్రబలంచేసే విధి క్రమం కమ్యూనిస్టులు రాయలసీమ కరువును గురించి విపరీతంగా ప్రచారం చేస్తున్నారని మంత్రి రంగారెడ్డిగారు స్థానికమున్సిఫ్ హైస్కూలులో పత్రికాప్రదర్శనం ప్రారంభిస్తూ నిన్న అన్నారు.

వ్యవసాయ పరిశ్రమలు, కళాఖండాలు మొదలయినవి ఈ ప్రదర్శనంలో ప్రదర్శించబడినవి. పురాతన కాలంలో సంతలనుకొంటిన ఇటువంటి ప్రదర్శనలవల్ల ప్రజలకు చాలా ప్రయోజనం అన్నారని మంత్రి రంగారెడ్డిగారు పత్రప్రదర్శనల ఉపయోగాలను గురించి ప్రసంగిస్తూ అన్నారు.

కడపజిల్లాలో కరువు నివారణ నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన ధనం వివరాలు తెలుపుతూ రాయలక్షేత్రం చేసుకొనగలవారికి మాత్రం గంజి సప్లయి చెయ్యడంవల్ల జిల్లాలో సోమరితనం ప్రబలి అభివృద్ధిపడుతుంటు కడగలదన్నారు

శ్రీమతి దురాబాయిగారు రాయచోటిలో కెలకొల్పిన కరువునివారణ కేంద్రం చేసిన కృషిని మంత్రి రంగారెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో ప్రశంసించారు. శ్రీకాళేశ్వరం, గండికోట ప్రాజెక్టులకంటే పెండికొండ, పులిచింతల ప్రాజెక్టులకు మండవర్షాభావ్యత ప్రజాశాలకలో అధికప్రాధాన్యం యిచ్చినందుకు భోపాలమిటీ నివేదిక మంత్రి రంగారెడ్డిగారు విమర్శించి కరువుప్రాంతాలలో నీటివనరులు పెంచడానికి యిది తోడ్పడుతుంది. ఉభయ దేశాలను పన్నిహితం చేసే కర్తవ్యం పత్రికా ప్రతినిధులదైన వున్నది.

రాయబారవర్గసభ్యులు హిందుస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ కార్టెలు, డా॥ రామన్ పరిశోధనాలయాన్ని వీక్షించారు.

విద్యార్థులు కార్మికులు కారు

సమ్మెలనవసరమని మంత్రి శంకరరెడ్డి ఉద్బోధ

రాయవరం, ఫిబ్రవరి 18: తూర్పు గోదావరిజిల్లా తాళ్ళపూడి మండలం రాయవరం గ్రామానికి ఈ నెల 17 వ తేదీన గ్రామోద్ధరణ కార్యక్రమాలు శ్రీ బులుసు ప్రభాకరపంతులు గారు నిర్వహించారు. కమ్యూనిటీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ మూగంటి భాస్కరరావుగారు, తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుగారు పలువురు ఇంజనీర్లు మంత్రితో ఆ పర్యటనలో పాల్గొన్నారు.

స్థానిక శ్రీరామయ్యబోర్డు హైస్కూలులో బహిరంగసభ జరిగింది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కవుల పల్లి పద్మనాభశాస్త్రిగారు మంత్రిగారిని సభ్యులకు పరిచయం చేశారు. తెలుగువారి పలు సంస్థలవారు మంత్రిగారికి సన్మానపత్రాలు సమర్పించారు. మంత్రి విద్యార్థుల్ని ఉద్దేశించి విద్యార్థులంటే కార్మికులుకారు, కేవలం విద్యార్థుల్లో సమ్మెలు ఎక్కువగా జరుగుతున్నవి. ఇది సమంజసమైన పద్ధతికాదు. విద్యార్థులు తమ పర్యవేక్షణల్ని చదువు పైకేంద్రీకరించాలి స్వతంత్ర భారత దేశం భావిపౌరులైన విద్యార్థులపై ఆధారపడిఉన్నది. కొందరు పరీక్షలు తప్పితే నిరాశపడకూడదు. అట్లు నిరాశ పొందకూడదు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శప్రాయులై ఉండాలి అన్నారు. స్కూలుల పరిస్థితి, ఉపాధ్యాయ విద్యార్థుల సమస్య ప్రదర్శన క్రమశిక్షణ తమ ఆంతరంగిక సలహాదారులతో సంప్రతింపులు జరిపారు.

పర్షియా బ్రిటిష్ ప్రభుత్వాలకుసమాధానంకుదుర్చుకుందని తాను ఆశిస్తున్నట్లు మొసాదిక్ సలహాదారైన డా॥ మేనాన్ ఈ సంప్రతింపుల అనంతరం ప్రకటించారు. నష్టపరిహారం విషయమై పర్షియాతో అవలంబిస్తున్న వైఖరిని మార్చుకోవడనీ, కాకపోతే పరిహారం చెల్లింపు ఎలా జరగాలో అనే విషయంలో మాత్రం కొంత పట్టుదల పడలించుకోవడానికి సిద్ధంగా వున్నామనీ, అయిన తెలియజేశారు. పెట్రోలుకొనుగోలుకు పంపకానికి హామీదర్శన మాంచించిన కొత్త పద్ధతి పంతొమ్మిదిగానే వుండనీ, అయితే పెట్రోలు కొద్దిగానైనా కొనాలి అన్నదే ముఖ్యం అని ఆయన అన్నారు.

పర్షియా రాజు షాకు సంగని సంధర్భాలు ఎప్పటికప్పుడు తెలియజేయబడుతున్నాయని ఆయన పెల్లడించారు.

పర్షియా ప్రభుత్వం తన ప్రత్యుత్తరాన్ని త్వరలోనే అందజేయగలదని, నిజాయితీగల మంత్రి ఫతేమీ ప్రకటించారు.

ప్రభుత్వ నిషేధాజ్ఞను ఉల్లంఘించి సమావేశాలు ప్రదర్శనలు జరిగినందుకుగాను టెహరాన్‌లో ఈవేళ 100 మందికిపైగా యువకులు అరెస్టు చేయబడ్డారు. ఈ ప్రదర్శనలలో ముఖ్యంగా కమ్యూనిస్టు సంస్థలు పాల్గొన్నాయి అనేమాట్లాడ్డ సాంకేతిక సలహాదారులను పర్షియానుంచి వెళ్లగొట్టాలనివారు నినాదాలు చేశారు.

నూనెసులభం చెయ్యబడింది

125 మిలియన్ గాలన్ల స్టోరేజి కెపాసిటీ

కేంద్ర ఖజ్జా-మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు. అప్పుడు ఇండియాలో నూనె సంపర్కం కురించి సరి ఉపయోగ్యం సంపర్కం ఇవ్వబడింది, అది బహుకూడాలకు నూనె సరుకుల సంపర్కం ఎంత బ్రహ్మాండమైన సరే అందుకు ఎంత కొద్దిసిబ్బంది కావాలో కేవలం కష్ట నష్టం ప్రదేశంలో అందుకు ఎంత కొద్దిసిబ్బంది కావాలో కేవలం కష్ట నష్టం ప్రదేశంలో అందుకు ఎంత కొద్దిసిబ్బంది కావాలో కేవలం కష్ట నష్టం ప్రదేశంలో

పెట్రోలు, కిరసనాయిలు, ఖనిజతైలం కొనలసిన జాబితాలోకి మొదలైన అనేక రూపాలలో నూనె ప్రపంచంలో వివిధప్రాంతాలనుండి ఇండియాకు మహా

చెన్నపురికి రాజన్‌బాబు రాక

(1 వ పేజీ తరువాయి)

వచ్చాను ఇక్కడ ఉండదలిచిన రెండు నూరుగోజుల్లో ఇంకెంతో తెలుసు కొన కుతూహలపడుతున్నాను. ఇంకా జరుగనున్న పథకాలలో మీలో కొందరివన్నా పువకలు సుకొనగలవని ఆశిస్తున్నాను అంతేదనుక మీదగ్గర సెలవుతీసుకొంటున్నాను"

తర్వాత సభాపనులంతా నిలబడగా అధ్యక్షులు, గవర్నరు, ముఖ్యమంత్రి దర్బారునుంచి బయటకు వచ్చారు అధ్యక్షులు, గవర్నరు గిండీరాజభవనానికి వెళ్ళిపోయారు.

గవర్నరు, ముఖ్యమంత్రులతో గోష్ఠి

ఈ మధ్యాహ్నం అధ్యక్షులు గవర్నరు, ముఖ్యమంత్రులతో కొంతసేపు ముచ్చటించారు. సాయంత్రం నాలుగు గంటలకు దక్షిణ భారత హిందీ ప్రచార సభను సందర్శించారు. సభ ప్రధాన మంత్రి శ్రీ కోటూరు సత్యనారాయణగారు అధ్యక్షులకు స్వాగతమిచ్చారు. అక్కడ్నుంచి అధ్యక్షులు కార్పొరేషన్ భవనాలకు వచ్చి తమై "లేడీస్ గార్డెన్స్" లో పౌర సన్మానం స్వీకరించారు.

విశ్వవిద్యాలయాల కర్తవ్యం

చిదంబరంలో అధ్యక్షుని ఉద్బోధ

అన్నామలై నగరి, ఫిబ్రవరి 21 :— "భారతదేశము ఏకము. ఉత్తరాదివారికి దక్షిణాదివారికి యేర్పడిన విభేదాలను తొలగించడానికి మార్గాలు ఆలోచించడం విశ్వవిద్యాలయాల, ముఖ్యంగా ఈ విశ్వవిద్యాలయాల కర్తవ్యమై వున్నది" అని అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు చిదంబరం అన్నామలై విశ్వవిద్యాలయ అభ్యుదయపథానికి సమాధానమిస్తూ ఉద్బోధించారు.

"విదేశీయ దండయాత్రలవంటి విచ్ఛిన్నశక్తులు తొన్నివున్నా, అంతరంగిక తగవులు ఎన్నివున్నా భారతదేశం ఏకంగావుండెను ఉత్తర దక్షిణ ప్రాంతాలవారికి ఆర్థికసాంఘిక జీవితంలో విభేదాలున్నట్లు పైకి కనిపించినా వీటి అడుగున మనులలోని సూత్రంవలె ఏకత్వం అవిచ్ఛిన్నవాహినిగా ప్రవహిస్తున్నది. ఈ విభేదాలను తొలగించడానికి విశ్వవిద్యాలయాలు మార్గాలు ఆలోచించాలి భారతదేశ విజ్ఞానము, సంస్కృతి జాతీయరాహులకు, దాక్షిణాత్యులకు అందరికీ అనుభవయోగ్యమైనదే, అందరికీ గర్వకారణమైనది. ఈ సంస్కృతిని పునరుజ్జీవింప చేయాలి. దాన్ని నవీన పరిస్థితులకు తగినదానిగా చేయాలి" అని అధ్యక్షులు అన్నారు.

విద్యార్థులను శీలసంపత్తి గలవారిగా చేయడం ముఖ్యమని అధ్యక్షుడు ఉద్బోధించారు.

విశ్వ విద్యాలయ ప్రాపజ్ఞాచార్యులను అధ్యక్షుడు ప్రశంసించారు.

సి. పి. రామస్వామి అయ్యర్

విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షుణ్ణి అభ్యర్థిస్తూ అన్నామలై విశ్వ విద్యాలయం ప్రాంతీయ విశ్వ విద్యాలయం మాత్రమేగాక గురుకులం గూడా అని అన్నారు. 'త్వరలో విద్యార్థులందరికీ విశ్వ విద్యాలయం వసతి కల్పిస్తుంది. తమిళ విజ్ఞానాన్ని పునరుజ్జీవింప చేయడమే విశ్వవిద్యాలయోద్దేశ్యము. కాని ఇలా పునరుజ్జీవింప చేయడంలో సంకుచితత్వం లేకుండా వుండదు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈ విశ్వవిద్యాలయం కృషి చేస్తుంది' అని శ్రీ సి. పి. రామస్వామి అయ్యంగారు అన్నారు.

ఘనమైన స్వాగతం

చరిత్రాత్మకము, పవిత్ర క్షేత్రము అయిన చిదంబరం నేడు అధ్యక్షునికి ఘనమైన స్వాగతం యిచ్చింది అధ్యక్షుడు రైల్వే స్టేషనునుండి పరాపరి నటరాజస్వామి దేవాలయానికి వెళ్ళి అర్చనలు చేశారు దోవపొడుగున పట్టణ వాసులు, చుట్టుప్రక్కలనుండి వచ్చిన గ్రామీణులు, విద్యార్థులు రోడ్డు కిరువైపులానిలిచి జయజయ ధ్వానాలు చేశారు. అర్చనలు దేవాలయ మర్యాదలతో అధ్యక్షునికి స్వాగతంచెప్పి గర్భగుడిలోనికి తీసుకువెళ్ళి నటరాజ విగ్రహాన్ని చూపారు.

ధనుష్కోటివద్ద మహోదధి-సాగరసంగమ పుణ్యతీర్థంలో స్నానంచేయబోయే ముందు రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు శాస్త్రోక్తంగా మహాసంకల్పం చెప్పించుకొంటున్న దృశ్యము

రాజేంద్రప్రసాదుగారు సపరివారంగా చిదంబరంలో శ్రీ నటరాజస్వామిదర్శనం చేసుకొని అర్చనాదులు సమర్పించివచ్చారు.



అణ్ణామలై విశ్వవిద్యాలయంలో విద్యార్థుల స్వాగత సన్మానసత్రం అందుకొనే ముందుగా తీయించుకొన్న గ్రూపు ఫోటో. ఇందులో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సర్ సి. పి. రామస్వామి అయ్యరు, ముత్తయ్యచెట్టియారు మొదలైనవారినికూడచూడవచ్చు.

అణ్ణామలై విశ్వవిద్యాలయంలో స్వాగత సన్మానసత్రంతో కూడిన కరంబాన్ని అందుకొంటున్న రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు

రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు త్రిరంగం వెళ్లినప్పుడు దేవాలయాధికారులు ఆయనకు శ్రీ రంగనాథుని రంగురంగుల రత్నాభరణాలన్నీ చూపెట్టారు రాజేంద్రబాబుగారు వాటిని ఎంతో ఆప్యాయంగా చూచి ఆనందించారు.



రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు ఇటీవల విశాఖపట్నంవెళ్లినప్పుడు వొకాశిక్షణలో శిక్షణపొంది ఉత్తీర్ణులైనవారికి యోగ్యతా పత్రాలూ, బహుమతులూ పంచిపెట్టారు అటువంటి సుకృతానికి నోచుకొన్న ఒకశిక్షితుడు వాటిని పుచ్చుకొంటున్న దృశ్యమిది

కొరియా సమస్య పరిష్కారానికి మధ్యప్రాచ్య రక్షణకూ ముడి

అమెరికన్ సైనిక ప్రముఖుడు బ్రాడ్లీ భావన?

న్యూయార్క్, ఫిబ్రవరి 21 : అంతర్జాతీయ రాజకీయ రంగంలో మధ్యప్రాచ్య వ్యవహారాలు క్రమంగా ప్రాముఖ్యానికివస్తున్నాయి. అమెరికా బ్రిటనులు మధ్యప్రాచ్య సమస్యకు వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశం కన్నా కొరియా కన్నా కూడా ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నట్లు యిక్కడి భావించబడుతున్నది కొరియాసమస్య త్వరలో పరిష్కారం కావాలంటే అందుకు మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ నిర్మాణమే మార్గమని అమెరికా సేనాధ్యక్ష మండలి అధ్యక్షుడు ఓమార్ బ్రాడ్లే అభిప్రాయపడుతున్నట్లు కమ్యూనిస్టు విలేఖరి రాబర్ట్ అలెక్ వెల్లడిచేశాడు.

మధ్య ప్రాచ్య రక్షణ వ్యవస్థలో ఈజిప్ట్ ప్రముఖపాత్ర వహించాలని బ్రాడ్లే కోరుతున్నాడట ఈ బ్రాడ్లే సూచన మీదనే జనరల్ నజీబ్ మన వచ్చే సూచనలో వాషింగన్‌కు రావలసిందిగా కోరుతూ అమెరికా ప్రభుత్వం ఆహ్వానం పంపిందనీ, జనరల్ నజీబ్‌తో అమెరికా ప్రభుత్వం మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థను గురించే కాక ఇజ్రేల్ అరబ్ దేశాలమధ్య యుద్ధవిరమణసంధి, ఈజిప్ట్ మొదలైన అరబ్ దేశాలకు అమెరికా చేయవలసిన సహాయం మున్నగు అంశాలను గూర్చి కూడా చర్చించగలదని తెలుస్తున్నది సూయెజ్ కాల్వ తిరిగి పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు తయారు చేయబడుతున్నట్లు, ఈ సంవత్సరాంతంలోగా బ్రిటిష్ సైన్యాలు ఆ ప్రాంతం నుంచి ఉపసంహరించబడటం తథ్యమనీ, కూడా అలెక్ వ్రాశాడు

అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ వాషింగ్టన్‌లో సమావేశం అయినప్పుడు ముఖ్యంగా ఈ సూయెజ్ సమస్య గురించే చర్చిస్తారని, సూయెజ్ పట్ల అమెరికా బ్రిటనల విధానాలను సమన్వయపరచడానికి ఈ సమావేశంలో ప్రయత్నం జరుగుతుందనీ, మరికొన్ని యితర వార్తలవల్ల కూడా తెలుస్తున్నది.

కెన్యాటాను శిక్షిస్తే విషమ ఫలితాలు

ఆఫ్రికన్ నాయకుని హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 20 : భారత ప్రభుత్వం అహ్వానంపై ఇండియాలో పర్యటనార్థమై వచ్చిన కెన్యా ఆఫ్రికా నాయకుడు ఒగింగా ఒడింగా ఈ వేళ ఇక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, జోమో కెన్యాటా తన విశ్వాస్య సేవతో దేశభక్తితో ప్రజల హృదయాలను చూరగొన్న మహానాయకుడనీ, ఆయనకు శిక్ష అంటూ విధించబడినట్లయితే, దానివల్ల చాలా విషమ ఫలితాలుకలుగగలవనీ, హెచ్చరికచేశారు.

కెన్యాలో మావ్ మావ్ ఉద్యమం లేనేలేదనీ అసలా మాటకు అర్థం ఏమిటోగూడా ఎవరికీ తెలియదనీ, ఆయన అన్నారు ఆఫ్రికన్లకు భారతీయులకు మధ్య స్నేహం నానాటికీ బలపడుతున్నందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు.

ఇండియాలో విద్యావిధానం పారిశ్రామిక స్థితిగతులు పరిశీలించడానికి తాను వచ్చానని, ఆయన తెలియజేశారు

ఒరిస్సాలో బస్సు రవాణా జాతీయకరణం

275 లక్షల ఖర్చుతో పంచవర్ష ప్రణాళిక

కటక్, ఫిబ్రవరి 21 : 1948 నుంచీ ఒరిస్సారాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ యాజమాన్యంకిందను, కంట్రోలుకిందనూ బస్సు రవాణాను నడపటానికి ఉన్నపద్ధతిని రాష్ట్రమంతటా విస్తరింపచేయటానికి ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించింది, దీనికోసం 275 లక్షల రూపాయల ఖర్చుతో ఒక పథకం చేయబడ్డది.

1948 పథకం సంబల్పూర్, కొలాహాండీ, బాలంగిర్, సుందర్ గర్ జిల్లాలకు, కటక్, ధెంకనాల్, గంజాం జిల్లాలలో కొన్నిప్రాంతాలకూ అమ్మబడుతున్నది ఈ కార్యక్రమం కింద ప్రభుత్వం 80 లక్షలను ఖర్చుపెట్టగా 16% పైగా లాభం వస్తున్నది, బొంబాయిలో 2% మాత్రమే వస్తున్నది

జాతీయం చేయబడ్డ సర్వీసులు కొన్ని ప్రభుత్వ కంట్రోలులోఉన్న సర్వీసులలో 31% పేర్లను రాష్ట్రప్రభుత్వం 20% ను రైల్వే మిగిలివదానిని ప్రజలు రవాణా నిర్వహించి కొనుక్కొంటున్నవి. ఈకంట్రోలు సర్వీసు ప్రస్తుతం ఒక్క గంజాంజిల్లాలో మాత్రమే ఉన్నది.

మదరాసు, ఫిబ్రవరి 22 : రాష్ట్రంలో ఫిబ్రవరి 7 తేదీతో అంతమైన వారంలో కలరావల్ల 497 గురు మశూచివల్ల 48 ప్లేగువలన ఒకరు చనిపోయారు.

మైసూరు బడ్జెటు లోటు పెరుగుదల

ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 21 : 1952-53 సంవత్సరానికి మైసూరు బడ్జెటు లోటు మొదట అనుకున్న ఒక కోటి రూపాయల కంటె యెక్కువగా వుంటుందని ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖమంత్రి అయిన శ్రీహనుమంతయ్యగారు నేడు మైసూరు వాణిజ్య సంఘవార్షిక సభలో ప్రకటించారు. ఈ సందర్భమున ఆయన ఇలా అన్నారు : కృష్ణరాజ సాగర్ రిజర్వాయర్ లో నీరు తగ్గడం వల్ల విద్యుచ్ఛక్తివల్ల వచ్చే ఆదాయం తగ్గింది. కరువుపరిస్థితులవల్ల భూమిశిస్తుగూడా తగ్గింది వస్త్ర సంబంధిత పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుంటుంది కనుక ఆహారధాన్యాలకు, ముఖ్యంగా జొన్నలకు పబ్లిక్ యివ్వవీలు లేదు మైసూరు అమ్మకాలపన్ను చట్టం యెలా అమలవుతున్నదో పరిశీలించడానికి 9 మందతో కమిటీ ఉప సంఘాన్ని యేర్పరుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు

ఆసుపత్రి రోగులను తగ్గించ ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి ప్రకటించారు ఇందువల్ల ఆసుపత్రులలో చేర్చుకొనబడే వారినుండి తక్కువ సొమ్ము వసూలు చేసే రుసుము తక్కువగా వుంటుంది.

ఒకటి ముఖ్యమైన అమ్మకం పన్ను చట్టం మార్పుకు ప్రజాపరిషత్ వారి వారు చేయదలుస్తున్న ఆందోళనకు ప్రభుత్వం లొంగదని, న్యాయవిరుద్ధమయిన పనులను అణచివేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

పార్లమెంటు సెలెక్టు కమిటీ యొక్క నివేదికపై మరణశుంకాల బిల్లు వ్యక్తి నుండి మహారాజులను, రాజులను మినహాయించకూడదని న్యాయశాస్త్ర దృష్టిలో మహారాజులు, పామరులు ఒకటేనని ముఖ్యమంత్రి అన్నారు.

అనంతపురం రైతుల అప్పులకు మంజూరు

ప్రభుత్వానికి 9 లక్షలు వాపసు: కలెక్టరు చర్యకు నిరసన

అనంతపురం, ఫిబ్రవరి 21 : జిల్లా ఆహార ఉత్పత్తి సంఘ సమావేశం మొన్నటిదినం జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగినది. కలెక్టరుగారు ప్రసంగిస్తూ ప్రభుత్వం యిటీవల రైతులకు అప్పుల నిమిత్తం మంజూరుచేసిన 12½ లక్షల రూపాయలలోను 9 లక్షలు తిరిగి ప్రభుత్వానికి యివ్వనిచ్చియుంటానని రైతులకు అప్పులు విత్తనాలు ఎరువులు సరఫరా చేసేందుకుగాను వివిధ గ్రామాలకు దరఖాస్తులు అన్నారు.

ఇదివరకు మంజూరు కాబడిన మొత్తంలో యింకా నిలవవున్నదనీ, తహశీలుదార్లవద్ద దాఖలు చేయబడిన అప్పు దరఖాస్తులు పరిశీలించగా, ప్రస్తుతం రు. 9 లక్షలు అవసరపడుతుందనీ అన్నారు. శాసనసభ్యులు వై. లక్ష్మీనారాయణరెడ్డి, వీ సుబ్బరాయుడు, శివశంకరరెడ్డి, కె. శాంతిప్పగారు వ్యవధిలేకుండే అంత మొత్తమును ప్రభుత్వానికి వాపసుచేయడం తగదనీ, రైతుల అభివృద్ధికై ఆ ధనం వినియోగించి తీరాలనీ కోరారు. రైతులు అప్పులకోసం దరఖాస్తులు పెట్టుకోలేదని అనడం తప్పని శ్రీ పిద్దన్నగౌడుగారు అన్నారు. కలెక్టరుగారు సమాధానమిస్తూ యింతవరకు మొత్తం మంజూరుకాబడ్డది 66 లక్షలు పైచిలుకు మొత్తంలోను దు 60 లక్షలు వివిధ కార్యక్రమాలకై వినియోగించబడినదని అంటూ లెక్కలు వివరించారు. పిదప ఎనుగు పెన్నారు ప్రాజెక్టును 1955 లోగా పూర్తిచేయాలనీ ప్రభుత్వం ఆయిల్ యింజన్లను రైతులకు సరఫరా చేయాలనీ సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్రవ్యాయామ శిక్షణ కళాశాల పరిగణన

విజయవాడ, ఫిబ్రవరి 20 : ఇటీవల ఇటీవల స్థాపింపబడిన ఆంధ్ర వ్యాయామ శిక్షణకళాశాలకు ప్రభుత్వంవారు పూర్తి రికగ్నిషన్ యిస్తూ పుత్రిస్తూ లిచ్చినట్లు తెలుస్తున్నది. వ్యాయామ శిక్షణలో యీ కళాశాలలో పరీక్షా కేంద్రంకూడా ఏర్పాటు చేయబడ్డదని అనుకుంటున్నారు. వ్యాయామ శిక్షణ కళాశాలల్లో నుదరాయం రాష్ట్రంలోఇదిరెండవది తూర్పుకళాశాలకు పంచాయతీలు, జిల్లాబోర్డులు, పురపాలక సంఘాలనిరాకరించియిస్తాయని వీలుగా నుదరాయం ప్రభుత్వం యిటీవల చట్టాన్ని సవరిస్తూ పుత్రిస్తూ లిచ్చినట్లు కూడా తెలియవస్తున్నది.

గోవావర్తకుణ్ణి 5½ లక్షల వరకూ మోసంచేసిన ముబారక్ ఆలీ

బొంబాయి కోర్టులో చార్జిషీటు దాఖలు

బొంబాయి, ఫిబ్రవరి 21 : సమన్ల విచారణ జరుగుతుండగా ఇటీవలనే జామీనునుంచి తప్పించుకు పారిపోయిన ముబారక్ ఆలీ అనే హైదరాబాదు వ్యాపారస్థునిమీద ఒకానొక గోవా వర్తకునివద్ద రూ. 5,47,900 పుచ్చుకొని మోసంచేసిన నేరానికై కేటిదినం పెనిడెన్సీ మేజస్ట్రేటు ఎదుట చార్జిషీటు దాఖలు చేయబడింది. వారంలోజాలపాటు సాక్షుల విచారణ జరిపినమీదట మేజస్ట్రేటు మోసం నేరానికై ఐ. పి. సి 420 సెక్షను క్రింద అతనిపై ఛార్జిమోపారు.

గోవాలో బట్వాడాచేసే నిమిత్త కరాచీనుంచి 2000 టన్నుల బియ్యం సరఫరాచేయడానికి ఈముబారక్ ఆలీ 1951 జూలైలో అగోవా వర్తకునికి మాట యిచ్చి ఒప్పందం కుదుర్చుకొని సందర్భం కింద జాలుగోవంతు మొత్తం ఇమ్మని అడిగి, రూ. 5,47,900 లు తీసుకొన్నాడట. అంతే మరి అతని విషయం లేదట.

ఇందులో కేసులో విచారణకై ఈ ముబారక్ ఆలీ ఆకస్మాత్తుగా ఇంగ్లాండునుంచి ఇండియాకు పంపబడగా, ఆ అకౌంటు దొరకబుచ్చుకొని గోవా వర్తకుడు అతనిపై కేసు పెట్టాడు.

గంజి కేంద్రాలు

మూర్కాపురం, ఫిబ్రవరి 17 : ఈ తాలూకాలో ఇటీవలి వరకు 85 గంజి కేంద్రాలు జరుపబడుతున్నవి దాదాపు నెగుర్కొంటున్న లీదలకు ఈ గంజి కేంద్రాలు ఏమాత్రం చాలవని ఒక వైపు అందోళన పొసుతుండగా నికరాపల్లి, చిన్నకోరణాల, సుటుపల్లి, ఇసుకపల్లి పురవరం, ఉమ్మడివరం, మిరియంపల్లి మొదలయిన గ్రామాలలో గంజికేంద్రాలు ఎత్తివేయబడినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

సూయజ్ నుంచి బ్రిటిష్ సేనల ఉద్వాసనపై చర్చలు ప్రారంభం

కైరో, ఫిబ్రవరి 21 సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటిషు సేనల ఉపసంహరణ విషయమై తొలి సంప్రదింపులు నేడిక్కడ ప్రారంభమైనవి బ్రిటిషురాయబారి స్టీవెన్సన్ ఈవేళ గంటన్నర సేపు ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ ఫాజీతో మాట్లాడారు.

పెప్సూలో ప్రతిష్టంభన: మరొకమంత్రి ఎన్నికపై ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఈవేళ పెప్సూ ముఖ్యమంత్రి తిరివాలా, కార్మికమంత్రి బాహాదూర్ సింగ్ ఎన్నికలు రద్దు కావటంతో ఇప్పటికి ఈ మంత్రివర్గంలో ముగ్గురి ఎన్నికలు రద్దయినవి ఇంతేకాక మరొక మంత్రి-సర్దార్ దారాసింగ్-ఎన్నికను సవాలుచేస్తూ ఒక దరఖాస్తు దాఖలులో ఉన్నది. అంటే మంత్రివర్గంలో ఇద్దరి ఎన్నికమాత్రమే ఇంతవరకూ సవాలు కాకుండా ఉన్నదన్నమాట

మొత్తం 50 మంది ఉండే పెప్సూ శాసనసభలో ప్రస్తుత పార్టీల బలం ఇది-యూనైటెడ్ ఫ్రంట్-ప్రభుత్వ పక్షం-25, కాంగ్రెసు 22, కమ్యూనిస్టులు 3, స్వతంత్రులు 2.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పరిస్థితి బలంగా లేకపోవటంవల్లనూ, మంత్రివర్గాన్ని విస్తరించటంలేదనూ మంత్రివర్గం తివ్రవ్యస్త క్షోభంగా పరిణమించింది ఏదో ఒక పార్టీ స్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగే వరకూ, అధ్యక్షుని పరిపాలన ఏర్పడ వచ్చునన్న సూచనలు చేయబడుతున్నవి.

పారిస్, ఫిబ్రవరి 21 : నిన్న ఈ వేళ ఇక్కడ జరిగిన యూరాపు సైన్యాల తాత్కాలిక నిపుణుల సంఘ సమావేశాల ఫలితంగా యూరాపు సైన్యంమీద ఒప్పందం ఇప్పటికన్నా చాలా వెనక్కు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

క్షతగాత్రులైన యుద్ధఖైదీల పరిటా

టోకియో, ఫిబ్రవరి 22 : తీవ్రగాయాలు తగిలి వ్యాధిగ్రస్తులయిన యుద్ధఖైదీలను బదిలీ చేయుటకు సంబంధించి తీవ్రమైన రాయబారాలు ప్రారంభించ వలసిందిగా కోరుతూ, మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మార్క్ క్లార్క్ కమ్యూనిస్టులకు ఈవేళ ఒక లేఖ అందజేశాడు.

88 వేల మంది ఉత్తర కొరియా యుద్ధఖైదీలను దక్షిణ కొరియా సైన్యాధికారులు బలవంతంగా తమ స్వంత సైన్యంలో చేర్చుకొని కమ్యూనిస్టుల మీద ప్రయోగిస్తున్నట్లు నవ చైనా వార్తాసంస్థ ఈవేళ ఆరోపణ చేసింది.

కొత్త పథకాలు

బెంగుళూరు ఫిబ్రవరి 21 : 58 గంటల నుంచి చేస్తున్న ఉపవాసాన్ని రాష్ట్రీయ శాసనసభ్యుడు శ్రీ వి. ఆర్. నాయుడు (కాంగ్రెస్) నేడు మధ్యాహ్నం విరమించారు.

దొంగ ఆయుధశాల: కమ్యూనిస్టు దంపతుల అరెస్టు

హైదరాబాదు, ఫిబ్రవరి 21 సిటీ క్రిమినల్‌కోర్టు జారీచేసిన వారంటు మేరకు ఆయుధాలచట్టం 19, 20 సెక్షనులక్రింద ఇవాళ పోలీసులు హైద్రాబాదు కమ్యూనిస్టు ప్రముఖుడుగా చెప్పబడే మహేంద్ర అనే ఆతనినీ, ఆతని భార్యనూ అరెస్టు చేశారు. యీమధ్యకాలంలో వారు ఒక ఆయుధాల నడుపుతూ వుండినట్లు నేరి మోపబడింది 1951 జనవరిలో ఒక పారి వారు అరెస్టయి ఉండినారు అప్పుడు వారివద్ద కొన్ని ఆయుధాలూ కొంత ఆయుధ సామగ్రికూడ దొరికాయి.

కమ్యూనిస్టు రామ మోహన్, అబ్దుల్ మలిక్ అబ్దుల్ రహీం అనే వారు వేటిదినం ఆయుధాల చట్టంకింద అరెస్టు చెయ్యబడ్డారు.

సినిమా
లో నటించ గోరువారికి అవకాశము కల్పించబడును. అప్లికేషన్ ఫారంకొరకు కొంతరణాల పోస్టు బిళ్లలు పంపండు.
FILM CAREERS
MADRAS 17

మిషనరీ అమ్మకము
పెట్రల్, యాన్మార్, టూట్సు, లిస్టర్, ఈస్టరన్ & ఇతరరకాల
"ఆయిల్ ఇంజనులు"
మరియు బిజిలన్ విభాగాలు, సరసమైన ధరలో లభించును
GEMINI ENGINEERING CO.
338, B. Thambu Chetty St., Madras-1.

వేలం నోటీసు

ఉండి పంచాయతీ బోర్డుయొక్క ప్రతి మంగళవారము జరుగు పంతి, శోభనాద్రి గూర్కెట్టు, కాట్టు ప్లాండు మొదలైన పాటలు 1958-54 సంవత్సర మునకు 28—2—1953 తేదిన మధ్యాహ్నము 3 గంటలు నగాయతు పంచాయతీ ఆఫీసులో బహిరంగ వేలములో పాడబడును గాన వేలంతి ప్రకటింపడ మైనది. పేనుమెత్స సూరపరాజు, 19-2-53. యోగిక్యూటివు ఆఫీసరు, పంచాయతీ బోర్డు, ఉండి. పశ్చిమ జిల్లా

వేలం నోటీసు

విజయనగరం మ్యునిసిపాలిటి.

1953-54 సంవత్సరమునకు చెందిన యీ మ్యునిసిపల్ కమ్యునిటీ లాలూకు కేళీలు, బస్సు, కాట్టు, ప్లాండులు, సూయజ్ ఫారము వగైరా గుత్తము 12-3-1953 తేదీ వుదయము 9 గంటలు లగాయతు మ్యునిసిపల్ ఆఫీసు నందు బహిరంగము గా కమిషనరువారిచే వేలము వేయబడును. వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవలెను. జి. రవీంద్రనాథ్,
విజయనగరం. 17-2-1952. } కమిషనరు, మ్యునిసిపల్ ఆఫీసు.

మద్రాసు కార్పొరేషన్ పెండరు నోటీసు

చూలై, రట్ లర్సు పద్ధతిలో స్కూలు షెడ్ కట్టుటకు నియమింపబడిన ఫారములో, మద్రాసు కార్పొరేషన్ కమిషనరుగారు 4—8—1953 తేదీ పొ॥8 గంటలవరకు పేలు వేసిన పెండర్లు అంగీకరించెదరు. పెండరు వెంట కార్పొరేషన్ [illegible] బయానా క్రింద రు. 150/-లు చెల్లించి చలానా జతపర్చ వలసియున్నది. పెట్టు ఒకటికి రు 5/-లు చెల్లించి, స్పెసిఫికేషన్, పెండరు డాకుమెంట్లు గల ఫారములు పెట్టు రిప్లేస్ చెల్లించినవంటి ఇంజనీరు గారి ఆఫీసునుండి పొందవచ్చును.
రిప్లేస్ చెల్లించిన, 16-2-1953. } సి. నరసింహం, కమిషనరు.

ఆంధ్రా యూనివర్శిటీ నోటీసు

1955 సం॥ పరీక్షకు చెందిన ఇంటర్మీడియెట్ పార్టు II తెలుగు బాషా-డీ పేపర్లు పాత్ర పుస్తకములు అచ్చు చేయుటకు 1953 [illegible] 18 వ తేదీ బుధవారం మధ్యాహ్నం [illegible] గంటలవరకు రిజిస్ట్రారుగారిచే సీలువేసిన కవరుపై అంగీకరింపబడును. ఇతర వివరములకు రిజిస్ట్రారువారిని క్రాసి తెలిసికొనవలెను.
వి. నాగరాజరావు,
వాల్తేరు. 18-2-53. } అక్టింగ్ రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటి.

REAL SWISS WATCHES
Each Gtd. 5 Years.
No. 7 Size 10½
15 Jewels WATERPROOF Rs. 45/-
17 Jewels WATERPROOF Rs. 50/-
No. 8 Size 7½
5 Jewels Rolled Gold Case Rs. 30/-
15 Jewels Rolled Gold Case Rs. 40/-
No. 9 Size 6½
FOR GENTS & LADIES
4 Jewels Rolled Gold Case Rs. 22/-
15 Jewels Rolled Gold Case Rs. 35/-
GERMAN POCKET WATCH Rs. 12/-
51 Model PEN 8/- Raja PEN 2/-
FREE INDIA WATCH CO.
POST BAG No. 6726, CALCUTTA-7.

సవరణ

ఫిబ్రవరి 23-వ తేదీ ఆంధ్ర పత్రిక 9-వ పేజీ చిత్రకళాంశములో శ్రీ. వెంకట పతి శెట్టిగారి ప్రకటన మ-వ లైనులో శ్రీ లక్ష్మయ్య అను పేరు పొరబాటున ప్రకటింపబడిన దానిని జి. లక్ష్మయ్య అని సవరించి చదువుకొనగోరబడినది.

ప్రకటన

రెంటచింతలలో (గుంటూరు జిల్లా) మా ఆంధ్ర దైనిక, పత్రికవార, భారతి మాసపత్రికలను వారి స్వంతి కార్యాలయానికి విక్రయించుటకు శ్రీ తిగిరి శ్రీ కట్టమూరి భీమపతిగారిని 21-2-53 నుండి నియమించబడినది.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

దేశం మొత్తానికి ఒకే పంచాంగం

మేఘనాథ షాహాకు ప్రధాని నెహ్రూ సూచన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20: భారత ప్రధాని పండిట్ నెహ్రూ పంచాంగ సంస్కరణ సంఘాధ్యక్షుడైన ప్రొఫసర్ మేఘనాథ షాహాకు శేటి దినం ఒక పంచేశం పంపుతూ, నిత్యజీవితిక్రమత-సాంఘిక వ్యావహారిక కార్యకలాపాల నిమిత్తం మన దేశంలో వాడుతూ వస్తున్న పంచాంగాలలో కొంత గుట్టు కైనా ఏకరూపతా పద్ధతి అవసరాన్ని కొట్టి చెప్పారు. ఆ పద్ధతిలోడ కాస్త్రీయదోరణిలో కే ఉండదగువన్నారు.

"పంచాంగ సంస్కరణ సంఘం వారు తమ పని ఆప్పుడే ప్రారంభించియుండుట పంతో సమర్థమైన విషయం. దేశంలో వాడుకయందున్న వివిధ పంచాంగాలను పరిశీలించి, దేశం మొత్తానికి ఒకే విధమైన ఒక చక్కని పంచాంగాన్ని రూపొందించే పనిని భారత ప్రభుత్వంవారు ఈ సంఘానికి అప్పగించారు. ఇప్పుడు దేశంలో మొత్తం 30 పంచాంగాలున్నట్లు తెలుస్తున్నది. అని అన్నీ కూడ తలో కొక విధంగా ఉన్నాయి. అని ఒక్క దారిన పట్ల లేదు.

పరిపాలనా వ్యవహారాల కోసమూ, రోజువారీ వ్యవహారాల కోసమూ మనం ప్రపంచంలో ఫలుపోట్ల వాడు తున్న గ్రెగోరియన్ పంచాంగాన్ని వాడుతున్నమాట నిజమే. ప్రపంచంలో పలువురు వాడుతూ వుండడమే దాని ప్రాధాన్యతకు కారణం. అందులో కొన్ని సుగుణాలు కూడ ఉన్నాయి. కాని అందులోనూ కొన్ని లోపాలు లేకపోలేదు. అది విశ్వజనీన వ్యాప్తి పొందక పోవడానికి ఆలోపాలే కొంత మటుకు కారణం.

ప్రజలు బాగా అలవాటుపడిపోయిన పంచాంగాలను మార్చడం కష్టమయిన విషయమే. అందువల్ల పాంథిక సంప్రదాయాచారాలు చాలా దెబ్బతింటాయి. కాని అవన్నీ కొన్నంత సంపూర్ణంగా అదే రూపొందక పోయినప్పటికీ, ప్రయత్నం చేయక తప్పదు. ఏమైనా పనే యిప్పుడు మన పంచాంగాలలో వున్న తికమకలు తొలగించాలి" అని పండిట్ నెహ్రూ, తెలియజేశారు.

కాలెండర్ కమిటీలో మాలవ్య సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: జాతీయ కంటికీ ఒకే కొలమాన పద్ధతి (పంచాంగం) ఉండాలని శాస్త్రపరిశోధన శాఖ డిప్యూటీ మంత్రి కె. డి. మాలవ్య గారు నేడిక్కడ ఇండియన్ కాలెండర్ రిఫారం కమిటీ (భారతీయ పంచాంగ సంస్కరణ సంఘం) ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు. ఈ సంఘం భారత వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధన సంస్థకు అనుబంధంగ ఏర్పడ్డది.

"జరిగేయబోయే పంచాంగ పద్ధతులన్నిటినీ శాస్త్రీయంగా పరిశీలించి, దేశమంతటికీ అన్వయించేట్లుగా, నిత్య వ్యవహారాలకూ, పండగ సెలవుల నిర్ణయం కొందరైన పరిపాలనా వ్యవహారాలకూ ఉపయోగించే పంచాంగాన్ని ఈ సంఘం రూపొందించగలదని ఆశిస్తున్నాను. యిక్కడ సమావేశమయిన ఖగోళ శాస్త్రజ్ఞులంతా అది సాధ్యమే నని శాస్త్రం తెలియచేశారు" అని ఆయన చెప్పారు.

సరిహద్దు గ్రామంపై పాక్ దుండగుల దాడి

తుపాకి కాల్పులలో ఒక భారత పౌరుని మరణం

మూర్తీ, ఫిబ్రవరి 20: ఒక్కొక్కరు పాకిస్థాన్ దుండగులు గతరాత్రితేక మారిలోని ఒక సరిహద్దు గ్రామమందలి ఒక ముస్లిం ఇంటిమీద దాడిచేసి, ఒక భారతీయుణ్ణి కాల్చి చంపి, ఇంకొక వీడుకురిని (అందులో ఒక ఆడమనిషి కూడ ఉంది) గాయపరచి, రూ. 3000 నగదు సహితం సరిహద్దు వెంబడిగా పలాయనం చిత్తగించారు.

ఆ కాల్చిన జట్టుకు ఈ పొరుగునవే ఉన్న పక్కీరా అనే పాకిస్థాన్ గ్రామవాసి నాయకత్వం వహించినట్లు గ్రామస్థులు చెప్పారు. సరిహద్దు వెంబడిగా ఉన్న భారతీయ గ్రామాల్లో అడపాదడపా పరంపరగా దాడులు జరిగినవి. ఈ జట్టుకు మద్దగార్లా లోని పాకిస్థాన్ సరిహద్దు క్యాంపునుంచి సహాయం లభిస్తూవుండినట్లు మూర్తీ పోలీసు అధికారి ఒకాయన చెప్పాడు.

గోమతేశ్వరుని మహా మస్తకాభిషేకం

మద్రాసు, ఫిబ్రవరి 21: మైసూరు రాష్ట్రంలోని శ్రవణ బెల్గోలాలో జరుగనున్న శ్రీ గోమతేశ్వరస్వామి మహామస్తకాభిషేక ఉత్సవాల సందర్భములో వచ్చిన ప్రజలకు వైద్యసహాయం చేయుటకు మద్రాసు శ్రీ జైన వైద్య సహాయమండలివారి పంచార వైద్యదళము ఈనెల 23 వ తేదీన మద్రాసునుండి బయలు దేరుతుంది.

1950 అక్టోబరులో స్థాపింపబడిన ఈ సంఘం అధ్యర్థిముల నగరంలో జాబ్లుప్రదేశాలలో వైద్య పదువాయుములు కల్పించబడినవి. 1952 డిసెంబరు చివరకు ఈ వైద్యాలయాలలో మొత్తం బాధ్యులుతుల 75 వేలమంది రోగులకు చికిత్సచేయబడింది. మొదటి దశ రాయలసీమలో ఈ సంఘం అధ్వర్యంలో ఒక సంచార వైద్యదళం వైద్య సహాయాన్ని చేసిన సంగతి పాఠకులకు విదితమే.

కాందిశీకఆస్తి చట్ట సవరణ బిల్లు

ప్రజాసభ ఆమోదము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ప్రజాసభవారు నేడు కాందిశీక ఆస్తి సవరణ బిల్లును ఆమోదించారు 'వల్లిపోయిన ఆస్తి'న్న కాందిశీకులకు సంబంధించిన మరికొన్ని చిన్నటి ఈ బిల్లు రద్దుచేస్తున్నది. ఇకముందు వల్లిపోయిన ఆస్తి'న్న కాందిశీకులు' అనేవారుండరు. ఇదివరకు యిట్టివారుగా ప్రకటింపబడినవారు నియమనిషేధము లన్నిటి నుండి విముక్తులవుతారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో పునర్నిర్మాణశాఖమంత్రి శ్రీఅజిత్ ప్రసాద్ జైను ఉపన్యసిస్తూ కాందిశీకులుగా ప్రకటించబడినవారికి ఈబిల్లువల్ల కలిగిన చదవ అన్నారు.

కరణాకరులకు రక్షణయిచ్చే వాగ్దానాన్ని ప్రభుత్వం కాదనడం విషయమై పక్షులు అనుమానాలు వెల్లడించారు. పరిహారమిచ్చే విషయంలో చేసిన వాగ్దానాలన్నిటినీ ప్రభుత్వం నెరవేర్చుతుందని మంత్రి హామీ యిచ్చారు. 'పరిహారంయిచ్చే పథకం విచారణలో వున్నది. త్వరలో దానిని పరిశీలిస్తాం, ప్రజలకు నివేదిస్తాం విలవుతుందని ఆశిస్తున్నాను" అని మంత్రి అన్నారు.

సోమవారంనాడు పరిశీలనకు రైల్వే బడ్జెటుపై చర్చ ప్రారంభిస్తారు.

సరిహద్దుల్లో పాక్ పోలీసుల దౌర్జన్యం

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: 1952 డిసెంబర్ 29 వ తేదీన నడియాజిల్లా (ప. బెంగాల్) లోని బాజాగంజ్ అనే గ్రామంలో బూనోజాతి స్త్రీలు 19 మంది పోయిలోకి కందిశంపనూ, చిరుకులనూ ఏరుకుని వస్తుండగా, పాక్ పోలీసులు పరిహద్దుదాటివచ్చి, వారిని తమతో లాక్కునిపోయినారు. అందులో ఒకామె తప్పించుకుని పారిపోయిరాగా, మిగిలినవారు నడియా జిల్లా మేజస్ట్రేటు హెచ్చరికమీద విడుదల చేయబడ్డారని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో తెలియజేశారు.

ఇటువంటి సంఘటనలను నివారించటానికి తగిన చర్యలు తీసుకుంటున్నామనీ, అయితే పూర్తిగా నివారించగల దర్యాలు ఎట్లా సాధ్యమో తోచదనీ, పాకిస్థాన్ కూడ ఇటువంటి ఫిర్యాదులను చేస్తున్నదనీ ఆయన తెలియజేశారు.

విదేశకంపెనీలు తమ దగ్గరఉంచే భారతీయసిబ్బందికి విధిస్తున్న ఉద్యోగ నియమాలను, తదితర వివరాలను పంపవలసిందని భారతప్రభుత్వం కోరినమీదట ఇప్పటివరకూ మొత్తం కంపెనీలలో ముప్పాతికవంతు వివరాలను పంపినవని వాణిజ్యమంత్రి ప్రకటించారు.

కేప్‌టౌన్, ఫిబ్రవరి 20: దక్షిణాఫ్రికా సత్యాగ్రహాన్ని అణచటానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం పార్లమెంటుకు ప్రతిపాదించిన ప్రజారక్షణ బిల్లు, శిక్షాస్మృతి సవరణబిల్లులకు దక్షిణాఫ్రికా క్రిస్టియన్ కౌన్సిల్ నిరసన తెలుపుతున్నదని కేప్‌టౌన్ ఆర్చిబిషప్ జాన్‌ఫీల్టన్ నేడు ప్రకటించారు. ఈ బిల్లులు క్రైస్తవ ధర్మసూత్రాలకు విరుద్ధంగా ఉండి, ప్రభుత్వపు ధోరణి తెలుపుతున్నవని అన్నారు.

వ్యాపారస్థుల సమ్మెవల్ల బొంబాయి మార్కెట్ మూసివేత

బొంబాయి, ఫిబ్రవరి 21: నేడు బంగారు ధరలు విపరీతంగా పెరిగిపోయిన కారణాన నిన్నటినుంచీ నేడు బంగారు మార్కెట్‌లో వ్యాపారస్థులు క్రయవిక్రయాలు జరపకుండా సమ్మె జరుగుతున్న కారణంవల్ల, లుధవా రంపరకూ మార్కెట్ మూసివేయబడినది. ఈ వేళకూడా మార్కెట్ మొదట్లో తెరవబడ్డది కాని, లావాదేవీలు జరగక మూసివేయబడ్డది.

బులియన్ ఎసోసియేషన్ అధ్యక్షుడు తివారీగారు నేటి ఉదయం మాట్లాడుతూ హాలీలా (కంట్రాక్టు ట్రాన్స్ఫర్‌లు) అ విషయమై విచారణలు జరపటానికి ఎసోసియేషన్ ఒక కమిటీని ఏర్పాటుచేసి ఉన్నదని చెప్పారు. కాని వ్యాపారస్థులు మాత్రం పోలీలకు సంబంధించిన వర్తకుల పేర్లను మార్కెట్లో ప్రకటించాలని కోరారు. వ్యాపారస్థులు డబుల్ మార్కిన్ (కాయిదా వ్యాపారంలో ఏర్పాటు చేసుకునే ఇచ్చి పుచ్చుటనే 'సేదా' లు) ను ఏర్పాటు చేయాలని కోరగా, తివారీగారు అది చట్ట విరుద్ధమని అన్నారు.

ఏది ఏమయినా ప్రస్తుతం మార్కెట్‌లో అవాంతర పరిస్థితిని ప్రకటించాలని వ్యాపారస్థులు కోరారు బుధవారం వరకూ మార్కెట్ మూయబడ్డది.

బాల్లుప్రదేశాలలో వైద్య పదువాయుములు కల్పించబడినవి. 1952 డిసెంబరు చివరకు ఈ వైద్యాలయాలలో మొత్తం బాల్లుపుతుల 75 వేలమంది రోగులకు చికిత్సచేయబడింది. మొదటి దశ రాయలసీమలో ఈ సంఘం అధ్వర్యంలో ఒక సంచార వైద్యదళం వైద్య సహాయాన్ని చేసిన సంగతి పాఠకులకు విదితమే.

పెట్రోలు కంపెనీల పనివారి కోర్కెలు

పనివారి భీమాపద్ధతిని పూర్తిగా అమలు చేయాలని విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 21: నగరంలోని వివిధ పెట్రోలు కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల సంయుక్త సమావేశం నిన్న హాయంత్రం గోఖలే హాలులో శ్రీ టి. యస్. రామానుజం గారి అధ్యక్షతన జరిగి, పంపర్వర లాభాలలో 7/12 వంతు పనివారికి బోనసుగా యివ్వాలనీ కోరుతూ తీర్మానించారు.

కార్మిక సంఘాలను ముందుగా 'పర్యన్స్ కమిటీలకు' సంప్రదించాలని లేబరు కమీషనరు పంపిన పర్యన్యాలకును నిమర్శిస్తూ, 'పర్యన్స్ కమిటీల' ను దైవంచిన కార్యక్రమములకు మాత్రమే పరిమితం చేయాలని, లేబరు కమీషనరు యిందుకు అంగీకరించని పక్షంలో పర్యన్స్ కమిటీలలోనుంచే తమ ప్రతినిధులను తక్షణం రాజీనామా నివ్వాలని ఆకాంక్షించాలని వివిధ ట్రేడ్ యూనియన్లను కోరుతూ తీర్మానించారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిల నిర్వహణను ట్రేడ్ యూనియన్లకు అప్పజెప్పాలని నగర ట్రేడ్ యూనియనుకవున్నిలు చేసిన తీర్మానాన్ని హర్షిస్తూ తీర్మానించారు. పనివారి భీమా పద్ధతిని మద్రాసు రాష్ట్రంలో 1958 జూలైనాటికి పూర్తిగా అమలు పరచాలనీ; కనీసం ముప్పుర్లు హైకోర్టుజడ్జీలు, యిద్దరుచొప్పున రెండుపక్షాల ప్రతినిధులతోను పారిశ్రామిక సంఘాలను ఏర్పాటు చేయాలనీ; క్రింది పారిశ్రామిక వివాదాల సంఘాలను రద్దుచేసి, నిజాయితీగల జడ్జీలుగల ట్రిబ్యునల్సును వాటి స్థానములో ఏర్పాటు చేయాలనీ, కాంట్రాక్టర్లచే విడుదలపబడిన పనివారి కనీస వేతనాన్ని కంపెనీల పనిలోనికి తీసుకొని, తక్కిన పనివారికన్నా సౌకర్యములు కల్పించాలనీ; ఉన్నతి పదవులకు అర్హులైనవారిని నియమించుటను నిరసిస్తూ కనీసం 50 శాతము ఉన్నత పదవులను ప్రమోషనుద్వారా భర్తీ చేయాలనీ; కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

యజమానులు పనివారియెడ గౌరవంతో ఆదరంతో ప్రవర్తించాలనీ, ప్రతి కార్మికునికి కనీసజీతపు భద్రతనీ యివ్వాలనీకూడ తీర్మానించారు.

శ్రీయుతులు యస్. త్యాగరాజన్ మోహన కుమారమంగళం, యస్. రాజరాజగోపాల్, కె. యస్. జానకిరామ్, టి. మన్మథం మొదలగువారుగూడ ప్రసంగించారు.

శ్రీ యస్. శ్రీరామ్ వందనములు సమర్పించారు.

నగరంలోని ఉద్యాన వనాల వినియోగం

పుష్ప ప్రదర్శనంలో గవర్నరు ప్రసంగం

మద్రాసు, ఫిబ్రవరి 21. "పిల్లలు ప్రకృతినుండి విషయాలు నేర్చుకొనుటకు పార్కులు ఉద్దేశింపబడినవి. కాని మనదేశంలో స్త్రీలు గృహకృత్యాలతో సతమతమౌతూ పిల్లలను తీసుకొని పార్కులకువెళ్లుటకు తీరిక యుండదు. అందువల్ల తల్లులు పిల్లలకు ప్రకృతివిద్యను గరపుటకు వీలుపడుట లేదు. అంతేగాదు ప్రకృతి సౌందర్యమును అనుభవించి ఆనందించే అవకాశం పసిపిల్లలకు లభించుటలేదు" అని మద్రాసుగవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ యీ ఉదయం పీపుల్సు పార్కులో కార్పొరేషను పూల ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

మేయరు శ్రీ టి. చెంగల్వరాయన్ గారు గవర్నరుగారికి తిరిగివెళ్లుట స్వాగతం చెప్పారు. "మన దేశంలో పార్కులు భారీగా వుంటే దారిపొయ్యే బాటసారి ఎవరో మధ్యాహ్నమునకు తీయటానికో, కుర్రెందుకో ఉపయోగింపబడుతున్నవిగాని అవి సరిగా ఉపయోగింపబడుటలేదు. అవిగూడ శ్రీ ప్రకాశ్ వివరించారు.

ఎన్నో కళాఖండాలుగా పేరుగడుస్తున్న అడవులను నిర్దాక్షిణ్యంగా ఉర్లగడ్డలు పండించుటకు కొట్టివేయబడుతున్నవి. మన అటవీ సంపద ఈ విధంగా నాశనం చేయబడుతున్నందువలనే మన వర్షపాతం తగ్గిపోతున్నది. ఉత్తర ప్రదేశ్‌లో సంవత్సరమునకు ఒక మైలు చొప్పున ప్రతి సంవత్సరం ఎడారి పెరుగుతూ వస్తున్నది. అందువల్లనే యీ ప్రమాదమును నివారించుటకు శ్రీ మున్షీగారు వనమహోత్సవమును ప్రారంభించారు. మనం కొట్టివేస్తున్న ప్రతి ఒక చెట్టు స్థానంలో కనీసం ఒక మొక్కనైనా నాటుటకు కంకణం కట్టుకోవాలి మన దేశంలో ఉర్లగడ్డలు పండించుటకు అడవులు పెంచుటకు తగినంత ప్రదేశమున్నది." అనిగవర్నరు వారు అన్నారు.

మనరాసు నగరం అందమైన నగరమని, చుట్టుప్రక్కల నివసించేవారు అంగీకరిస్తే, సంతోష పూర్వకంగా తాను దీనిని తమఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కలుపుకొని, ఉత్తర ప్రదేశ్ ముఖ్యపట్టణంగా చేసుకుంటానని గవర్నరుగారు చెప్పారు.

మదరాసు కమీషనరు శ్రీ పి. ఎస్. సుబ్బరాయన్ గారు మాటలాడుతూ నగరంలో కార్పొరేషనువారు 7 పెద్ద పార్కులను, వాటితో పాటు, రోడ్డుల పాలు, 'ట్రాఫికు ఐలెండు'ల మీద గూడ అందంగా మొక్కలను పెంచుతున్నారని చెప్పారు. వందిన సమర్పణతో సభ ముగిసింది, గవర్నరు గారు తిరిగివెళ్లు ప్రదర్శనలోని వివిధ పూల మొక్కలను చూశారు.

కమ్యూనిటి ప్రాజెక్టుల నిర్వహణ

ఉద్యోగులతో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని చర్చ

మదరాసు, ఫిబ్రవరి 21: ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి ఇవ్వాళ సెక్రటేరియట్‌లో కమ్యూనిటీ ప్రాజక్టు ఎగ్జిక్యుటీవు ఆఫీసర్లతోనూ, ప్రాజక్టుల నిర్వహణతో ప్రమేయమున్న డిపార్టుమెంటుల అధికారులతోనూ చర్చలు జరిపారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీయం. ఎస్. శివరావున్ ఐ, సి. ఎస్. మత్స్యశాఖ డైరెక్టరు శ్రీఅనంతరామన్ ఐ. సి. ఎస్. కమ్యూనిటి ప్రాజక్టుల డైరెక్టరు శ్రీటి. ఎస్. రామచంద్రన్ ఐ. సి. ఎస్. పనికారవంపల రిజిస్ట్రారు శ్రీజె. సి. రయాన్ యూనియన్ వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింటు కార్యదర్శి శ్రీదిత్తార్ సింగ్, కాకినాడ పెద్దాపురం ప్రాజక్టు ఎగ్జిక్యుటీవు ఆఫీసరు శ్రీ మా కంటి భాస్కరరావు కడప కర్నూలు ప్రాజక్టు ఎగ్జిక్యుటీవు ఆఫీసరు శ్రీ ఎస్. ఎస్. బరదాచారి తదితర ఉద్యోగులు ఈ సమావేశములో పాల్గొన్నారు.

వ్యవసాయోత్పత్తిని పెంపొందించే మార్గములు గురించి ఈ సమావేశంలో ప్రధానముగా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

పరిశోధనలవల్ల రాష్ట్రములో కావలసిన ఎరువులో మూడవవంతు మాత్రం లభ్యమౌతోందని, అది కేవలం పరిపంటకుమాత్రం పరిపోతోందని కనుక వ్యవసాయోత్పత్తిని ఎక్కువ చేయుటకు నత్రజని ఎరువులను పెంచుట అవసరమని వ్యవసాయశాఖ డైరెక్టరు సమావేశానికి తెలియజేశారు.

ఎరువులబలము తక్కువ అవుటవలన టన్నుధాన్యం పండించుటకు ఆంధ్రప్రాంతంలో ఏ సీర్షము 1925-26 నుండి 1950-51 కి 1 403 యకరములనుండి 1 587 యకరములకు పెరిగినట్లు కూడ తెలియుచున్నది. ఆంధ్రప్రాంతంలో 93.2 వేల టన్నుల నత్రజని, శేషించిన రాష్ట్రంలో 105.7 వేల టన్నుల నత్రజని వుందనీ, పరిపంటకే ఆంధ్ర ప్రాంతంలో 86.5 వేల టన్నులు, శేషించిన రాష్ట్రంలో 100.8 వేలటన్నులు నత్రజని కావలసివుంటుందని వ్యవసాయశాఖ డైరెక్టరు ఇచ్చిన వివరాల ద్వారా తెలియుచున్నది. చంగల్పట్టు జిల్లాలో పరిశోధన ఫలితముగ కావలసిన ఎరువులో 26% మాత్రం లభ్యమౌతున్నదట. ఇతర ప్రాంతాలలో కూడ స్థితి దీనికి భిన్నముగ వుండదని భావించబడుతోంది.

ఎరువుల పంపిణీ

యూనియన్ వ్యవసాయ మంత్రి వర్గ జాయింటు కార్యదర్శి శ్రీదిత్తార్ సింగ్ ఇవ్వాళ ఉదయం రివిన్యూ బోర్డులో వ్యవసాయశాఖ డైరెక్టరు, ఆహారోత్పత్తి కమిషనర్‌తో ఎరువుల పంపిణీ గురించి చర్చించారు. ఈచర్చలలో ఎరువు వ్యాపారస్థుల ప్రతినిధులు కూడ పాల్గొన్నారు.

ఆస్ట్రేలియా పత్రికా ప్రతినిధి వర్గం

మద్రాసు, ఫిబ్రవరి 20: ఆస్ట్రేలియన్ పత్రికా ప్రతినిధివర్గం ఈసాయంత్రం 'హిందూ' పత్రికా కార్యాలయం దర్శించారు హిందూ పత్రికా సంపాదకుడు శ్రీ కస్తూరి శ్రీనివాసన్ గారు వారికి స్వాగతమిచ్చారు. శ్రీ శ్రీనివాసన్ గారు వారి గౌరవార్థం చేసిన విందులో శ్రీయుతులు భాసా సుబ్బారావు, పి. ఆర్. శ్రీనివాసన్, పి. కె. యు. కిడాస్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ఏలూరు పురపాలక సంఘ సాధారణ సమావేశము నిన్న మధ్యాహ్నం శ్రీ దాసరాజు వెంకట్రావుగారి అధ్యక్షతన జరిగింది.

సమావేశం ప్రథమంలో శ్రీ. కే.ఎస్. గోపాలస్వామి అయ్యంగారి మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

కౌన్సిలుహాలులో శ్రీ. కే. శ్రీ పొట్టి శ్రీరాములుగారి చిత్రపటాన్ని ప్రతిష్ఠించాలని, కౌన్సిలు అధ్యక్షులు శ్రీ రాజబాలగోపాలరావు నాయుడు గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా కౌన్సిలు సర్వసమ్మతంగా ఆమోదిస్తూ, ఆ చిత్రపటాన్ని బహూకరించవలసిన కంగీకరించిన శ్రీ గోపాలరావు నాయుడుగారికి తమ కృతజ్ఞత తెలిపారు (స్వ. వి.)

వినుకొండ హైస్కూలులో చోరీ

వినుకొండ, ఫిబ్రవరి 17: వినుకొండ హైస్కూలులో క్రిందటిరాత్రి జరిగిన చోరీఫలితంగా 750 రూపాయలు అపహరింపబడినట్లు తెలుస్తున్నది. విద్యార్థులు నాల్గించిన తేశాల తాలూకు సొమ్ము పెట్టెలో పెట్టి శాఖ వేసి రైటుగారింటికి వెళ్ళారట. మరుసాడు బడికి వచ్చేసరికి తాలుపులు తెరచి వున్నవట. ఈ విషయమై పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

ఆహారపదార్థాలపై అమ్మకం పన్ను

మినహాయింపుకై కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సంప్రదింపులు

కర్నూలు, ఫిబ్రవరి 21: రాజ్యాంగం ప్రకారం ఆహారపదార్థాల అమ్మకం మీద అమ్మకం పన్ను మినహాయింపు చేటంటకు వీలుగా ఒకశాసనం ప్రవేశపెట్టే విషయం గురించి భారతి ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలతో సమాలోచనలు జరుపుతున్నదని మద్రాసు సహకారశాఖమంత్రి డి. పంచయ్యగారు నిన్న హాయంకాలం స్థానిక హనుమాన్ కోఆపరేటివ్ స్టోర్సు వారు సమర్పించిన సమ్మాన పత్రానికి సమాధానంగా చెప్పారు.

దుకాణాల సమస్తాల చట్టంగురించి వి. వి. సుబ్రహ్మణ్యంగారి నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఆ పరిశీలన పూర్తయిన తరువాతే పదను చట్టం నుంచి సహకార సంఘాలనిర్వహించే దుకాణాలను మినహాయించే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించగలదని కూడా మంత్రి పంచయ్యగారి చందర్భంలో వెల్లడించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో నెలకొల్పబడిన సహకార సంఘాల దుకాణాలు దేశానికి ఎంతో సేవచేసినవని ఆయన వాటిని ప్రశంసించారు. ఆహార పదార్థాల మీద కంట్రోలు తీసివేయడంవల్ల సహకారోద్యమానికి దెబ్బతగిలిందంటూ సహకార సంఘాల యాజమాన్యాన నిర్వహింపబడుతున్న దుకాణాలలో కేవలం ఆహారపదార్థాలే గాక బట్టలు మొదలయిన వాటిని అమ్మవలసిందిగా చాలా కాలంనుంచీ సలహా యివ్వబడుతున్నదన్నారు.

ఆ దుకాణాలలో కొన్నింటి ఆర్థిక పరిస్థితులు ఈవాడు చక్కగా వున్నందుకు మంత్రి పంచయ్యగారు హర్షం ప్రకటించారు. స్థానిక పనకదుకాణాలలో జారీపరకం విక్రయం సప్లయిచేయబడుతున్నదని ప్రజలు చెబుతున్న విషయం గురించి ప్రస్తావించుతూ ఆ దుకాణాలలో జారీపరకమైన ఎర్ర విక్రయం చాలా ఎక్కువధరలకు అమ్మబడడం నిజంగా శోచనీయమన్నారు. ఇకముందు ఆ దుకాణాలలో మేలిరకం విక్రయం సప్లయిచేయబడకలదని ఆశిస్తున్నామన్నారు.

అంతకుముందు హనుమాన్ కోఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షులు వి. గిద్దయ్య శెట్టిగారు మంత్రికి స్వాగతమిచ్చి విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఆహారధాన్యాలమీద అమ్మకం పన్ను మినహాయించాలనీ, పదను స్టోర్సు భవన నిర్మాణానికి ఇంతవరకు పంచిపెట్టబడకుండా నిలువవున్న లాభాల రూపంలో వున్న 88 వేల రూపాయలను వినియోగించడానికి అనుమతించమనీ ఆ విజ్ఞాపనలో అభ్యర్థించబడింది.

మంత్రి పంచయ్యగారి ఉపన్యాసం పూర్తయిన తరువాత జజాబ్ మహబూబ్ అలీఖాన్ కృతజ్ఞతాభివందనాలతో సభ సమాప్తమయింది. (స్వ. వి.)

మడకశిరా తాలూకాలో పంటల అంచనాలు

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

మడకశిర ఫిబ్రవరి 18: మడకశిర తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎ. ఆనంద కృష్ణయ్యగారిలా ప్రకటిస్తున్నారు.

"మడకశిర తాలూకాలో పంటల అంచనాలు సరిగ లేనందువల్ల రైతులకు న్యాయము జరుగలేదు. ఈ తాలూకా అంతటికీ మడకశిరా ఫిర్కా గ్రామాలకు మాత్రము రెమిషన్సు అర్హత కలిగినవని నిర

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

కృష్ణాజిల్లా, గుడివాడ కాపురస్తులు శ్రీ గొట్టిపాటి సూర్యనారాయణగారి జీవితముపై జారీ చేసిన 88,831/486895 నెంబర్లు గల పాలిసీ పోయినదని వచ్చినందున, యీ ప్రకటన తారీఖునుండి (30) రోజులలోగా దొరుకకపోతే అట్టి పత్రములు కూడ రద్దు అయినవి అని తెలియజేయుచున్నాము.

యల్. యస్. వైద్యనాథన్, 22-2-53. మేనేజరు, బొంబాయి.

భల్లారిజిల్లా మున్సిఫ్ కోర్టులో

O S 384/52

వాది: మోపూరు భోగన్నగారి కృష్ణమూర్తు గారాయుడు కిష్టప్ప 26 సం॥ కృషుడు, జరాయతి, రాయదుర్గం.

ప్రతివాది: బీగాల వెంకటప్ప కుమార్తు రాయుడు 45 సం॥ కృషుడు, వ్యాపారం, రాయదుర్గం.

పై కేసుపరిచిన వాది ప్రతివాది జోజనసుటకు 25-3-53 తారీఖు ఉంది. ఆ రోజు ప్రతివాది ఖచ్చితముగా గాని, తన ప్లీడర్ ద్వారా గాని హాజరు కాకపోతే పై తీర్పుకు తీర్మానింపబడును.

ఎస్. గుర్రుదాజరావు, వాది వకీలు.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా జొన్నలపాడు యిటీ బోర్డులో తమ తరఫున తెల్పిన పనులకుగాను 27-2-53 తేదీన సాయంత్రం 5 గం. వరకు సీలు చేసిన టెండర్లు ఆహ్వానింపబడును.

1. కొల్లిపరలోని పిడుపర్రులాకు వరకు (లాకు రోడ్డు) ఉన్న రోడ్డుకు మెటలు చేయుట ఎస్టిమేటు. 84600

శ్రీ చెరువు పనుల ఎస్టిమేటు.

మూలధనం రు. 9000

వివరములు ఆఫీసు పని వేళల కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) జొన్నల నాగిరెడ్డి, ప్రెసిడెంటు పంచాయితీబోర్డు, కొల్లిపర, 19-2-1953

శ్రీ కృష్ణా జిన్నింగ్ అండ్ గ్రాండ్ సెట్ ఫ్యాక్టరీ,

గుంటూరు.

ఫైనాన్సర్ ప్రతి సంవత్సరం నిమిత్తం 1953 సంవత్సరపు ఫ్యాక్టరీ అదనపు కంట్రాక్టుకు టెండర్లు వ్యాకరీ అవసరమగలవారు 5-3-53 తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం జరుగును. వివరములు పాటశాలమందు తెలుపబడును.

పెద్దుమాళ్ల వెంకటకోటయ్య, మేనేజరు.

దక్షిణ రైల్వే

దక్షిణ రైల్వే గ్రెయిన్ మూలకు సరకుల సప్లయి నిమిత్తము టెండర్లు,

దక్షిణ రైల్వే గ్రెయిన్ మూలకు తినుబండారములు సప్లయి చేయుటకు ఒక్కొక్క సరుకుకు ఒక్కొక్క బోనుకు విడి విడిగా టెండర్లు, చెర్మాక్, జాయింట్ పర్చేసింగు బోర్డు, సదరన్ గ్రూప్, C/o కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ మూలకు, దక్షిణ రైల్వే, మద్రాసు లీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1 వారికి 18-8-1953 తేదీ మధ్యాహ్నము 12-00 గంటలవరకు అంగీకరింపబడును.

2. బోర్డు I. దక్షిణ రైల్వే, మద్రాసు.

కావలసిన సరుకులు:

(1) నువ్వుల నూనె

3. బోర్డు H. దక్షిణ రైల్వే, తిరుచినాపల్లి.

కావలసిన సరుకులు:

(1) నువ్వుల నూనె

4. టెండర్లు పైటెదలచినవారు, తమ టెండర్లను సీలుతో ఫారములలో పంపవలెను. ఫారము ఖరీదు (రూ) (ఒక్కొక్కదానికు ఒక్కొక్క ఫారము వంతు) 1/- రూపాయ మద్రాసు, పర్చేసింగ్ ఆఫీసర్, దక్షిణ రైల్వే, సి-స్టోరు ఆఫీసర్ కు చెల్లించి, దిగువ పేర్కొనబడిన ఆఫీసునుండి పెట్టుకోవలెను. స్పెసిఫికేషనులో పేర్కొనబడిన ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరికి మరొకరికి మార్చుకోవడానికు వీలు లేదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

నిర్ణీతమైన ప్రొఫార్మాలో పిరిజనులలో రాబడి పన్ను చెల్లించిన సర్టిఫికెటు దాఖలు చేయుట, టెండర్లు విచారింపబడుటకు ముఖ్యావసరము రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు ప్రొఫార్మాదిగువ పంతికంగా పొందవచ్చును.

పన్ను విధింపదగిన ఆదాయము లేక, అందువల్ల పన్ను చెల్లించిన సర్టిఫికెటు నిర్ణయించిన ప్రొఫార్మాలో పంపనేని టెండరుదారు ఆ విధముగా ఒక ప్రమాణమూలక పైన అఫిడవిటును వ్రాసి దాని యథార్థతను రుజువు అయ్యే కాగితాలు ఆఫీసువారికి గూడ పంతికము చేయించవలెను.

చీఫ్ క్లర్క్,

జాయింట్ పర్చేసింగ్ బోర్డు (దక్షిణ, తూర్పు రైల్వేలు) కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ పాపు ఆఫీసు దక్షిణ రైల్వే, మద్రాసు లీచ్ స్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు - 1. 21-2-1953

ఆంధ్ర రాష్ట్రంలో గవర్నరు పాలన

కాంగ్రెసు సూచించలేదని ప్రధాన కార్యదర్శి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 20: ఆంధ్ర రాష్ట్రంలో సుస్థిరమైన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఒక పటిష్టమైన ఏకైక రాజకీయపార్టీ ఏర్పరచలేని పరిస్థితిలో తిరిగి ఎన్నికల ద్వారా సుస్థిర ప్రజాస్వామిక ప్రభుత్వ నిర్మాణానికి ప్రజానీకానికి అవకాశం కలుగజేయటమే ఉత్తమమైన ప్రజాస్వామిక ప్రభుత్వాల కర్తవ్యం అసత్యాల ప్రచారాలకు అన్నివేళలా కాంగ్రెసు కృషి చేస్తుంది. ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా కాంగ్రెసు ఎన్నడూ గవర్నరు పరిపాలనను కోరలేదు. ఇకముందుకూడా కోరబోదు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీఅబూరి సత్యనారాయణ రాజుగారు ఇంటర్వ్యూలో కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రజాతులలో ఒక్కటైన శ్రీదండి రాజేశ్వరరావుగారు ఇటీవల చేస్తున్న కాంగ్రెసు నాయకులు తమని పదేపదే గవర్నరు పాలన కోరారు, అని దుష్ప్రచారాన్ని ఖండించారు.

అబూరి సత్యనారాయణరాజు పెండ్లికార్డుల్లో కాంగ్రెసు నాయకులు ఈ ఉద్యమం మద్రాసునుంచీ ఇక్కడకు వచ్చాయి

ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామిక పరిపాలన కోసం ఎన్నికలు నిర్వహించటానికి వీలుగా బలీయమైన ఏకైకపార్టీ ఏర్పడటానికి పరిపూర్ణంగా ప్రజాస్వామ్యానికి వాదులమైన మేము అన్ని విధాలా తోడ్పడటమే కాకుండా, ప్రయత్నిస్తామని నక్కాణించారు.

అసలు ప్రజాస్వామిక విధానానికి విరుద్ధంగా తమపార్టీ నియంతృత్వాన్ని దేశంలో నెలకొల్పవలసి వస్తే త్రియంగ కమ్యూనిస్టుపార్టీకి పూర్తి తోడ్పడ్డానదని విన్నవెంటనే వరకూ కాంగ్రెసు వారులు ఎన్నికలం చేస్తియపడుతున్నారని అసత్య ప్రచారం చేసిన కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలు వస్తాయని వదంతులు బయలుదేరగానే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికల గ్రామపంచాయితీల ఎన్నికలదృష్ట్యా ప్రజాభిప్రాయం తమకు పూర్తిగా అనుకూలంగా ఉన్నదని నమ్మి, ఎన్నికలు అవసరంలేదని ధోరణిలో కలగజేస్తున్నారని సత్యనారాయణరాజు వెల్లడించారు.

ఐదేళ్ల ప్రణాళిక అంచనాల సవరణ

ఆంధ్రరాష్ట్ర స్థాపనవల్ల అవసరమని ఆర్థికమంత్రి

మద్రాసు, ఫిబ్రవరి 21: "ఆంధ్ర రాష్ట్రం నిర్మింపబడుతున్నందున, నిర్మాణానంతరం పంచవర్ష ప్రణాళికలో మన కార్యక్రమంలోని, సంపదను, అంచనాలను తిరిగి తయారుచేయవలసియుంటుంది" అని మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు నిన్న భాయంత్రం పి. ఎం. సి. ఏ. లో మాట్లాడుతూ చెప్పారు. డా॥ పి. వి. చెరియన్ సభకు అధ్యక్షతవహించారు.

ఆర్థికమంత్రి మాట్లాడుతూ కేంద్రం దక్షిణాదికి 140 కోట్లు కేటాయించిన సమయం మనల నిర్లక్ష్యంచేశారనవలసి వస్తుంది, అన్నారు. చాలా ప్రజాశీకలు ఆంధ్రదేశంలో కేంద్రపరిపాలనలో ఉన్నవనీ వాళ్లు చేయవద్దాక శేషించిన రాష్ట్రం తమ సంపదను సద్వినియోగం చేసుకోంటూన్నదన్నారు.

మరికొందరు మాట్లాడాక సభ ముగిసింది.

విశాఖపట్టణంలో త్యాగరాజ తృతీయ వర్ధంత్యుత్సవాలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 18: తూర్పుగోదావరిజిల్లా తిమ్మరాపురంలో మన్న అఖిలభారతప్రకృతిచికిత్సా కేంద్రంలో శిక్షణ పొందదలచిన నిరాశ్రయులకు సంస్థల ప్రతినిధులు తమకు దిరాఖాస్తులు పంపుకోవాలని గాంధి స్మారకనిధి అంధ్రశాఖవారు తెలియచేస్తున్నారు. మిత్రం యీ శిక్షణంలోని 20 స్థానాలలోను రాష్ట్రాలు ఆంధ్రకు కేటాయించబడినవి. —పి. టి. ఐ.

కోరుకొండ యాత్ర

యాత్రికులకు విజ్ఞప్తి

కోరుకొండ, ఫిబ్రవరి 17: రాజమండ్రి తాలూకా కోరుకొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణమహోత్సవములు యీ ఫాల్గుణ శుద్ధ ఏకాదశినుంచి (24-2-53 నుండి) పౌర్ణమివరకు (28-2-53 వరకు) 5 దినములు జరుగగలవు. ప్రతి సంవత్సరమూ యీ మహోత్సవమునకు లక్షలాది యాత్రీకులు పలుశాఖలనుంచి రావడం పరిపాటి. శ్రీ స్వామివారి దర్శనమపేక్షించి రాగోరు యాత్రీకులు, యీ సంవత్సరం యీ ప్రదేశమంతా, వాహనములేక, నీరూ, తిండిలేక కడుపు ప్రాంతమున, గమనింపగలరు. కడుపు భిజంభించిందని తిండిగింజలు లేవు. నూతులు ఎండి, బీటలువారినవి. పెద్దపులులతో నీటిచుక్క లేదు. ఇంతటి భయంకరమైన కడుపు గడ్డచిన 50 సం॥రాలలో ఎవరూ, ఎక్కడా చూచియుండలేదని గగ్గోలు బయలుదేరింది. అన్ని జిల్లాలు అల్లల్లాడిపోతున్నవి. గత్యంతరం లేక అనేక కుటుంబాలవారు యీ ప్రాంతాన్ని వదలివెళ్లిపోతున్నారు యాత్రీకులు దీనిని బాగుగా గమనించకోరుతున్నారు. కళ్యాణ మహోత్సవానికి తొందరపడి ఎవరైనా వచ్చినచో చాల బాధలకు లోనగావలసివస్తుంది.

ప్రతియేటా, పలువురును ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రత్యేక ఆకర్షణలు ఏర్పాటు చేసి, అదరించే మేము యీ సంవత్సరం యిట్టి ప్రకటన చేయవలసి వచ్చినందున చాల విచారించుతున్నాము. రాయలసీమ, బంగాళ, కడుపులను మించిన యీ హృదయవిదారకం, కెదలకుగాని, ప్రభుత్వానికిగాని యింతవరకూ దృష్టికి రాకపోవడం చాల శోచనీయం కాబట్టి యాత్రీకులు దీన్ని గమనించండి. తొందరపడి రాకండి. మీరు బాధపడక, మమ్ము బాధపెట్టక యీ సంవత్సరం మమ్మలిని క్షమించండి.

ప్రభుత్వం వెంటనే కడుపుప్రాంతంగా దీన్ని ప్రకటించి, కడుపుపనులు ప్రారంభింపచేసి యీ నిస్సహాయుల బాధ మంపగలదని ప్రార్థిస్తున్నాను (స్వ. వి.)

నిడదవోలు మహిళా సమాజం

నిడదవోలు, ఫిబ్రవరి 18: నిడదవోలులో మహిళాసమాజ వార్షికోత్సవము మూడురోజులపాటు జరిగెను. కొవ్వూరు ఆంధ్రక్రిస్తవ విద్యాలయం ప్రధానపుపాధ్యాయులు శ్రీ కోరాడ వరలింగమహప్పారుగారు సభకు కథ్యతవహించి శ్రీమతి చర్ల మునిలాంబగారు, సదస్యులకు స్వాగతము తెల్పిరి. మండవిలి జానికమ్మగారు వార్షిక నివేదికను సమర్పించిరి. స్థానిక ప్రజాసేవకుడు జనాబ్ షేక్ బాగూరు సాహెబు శ్రీమతి కొమ్మూరెడ్డి నీలకంఠేశ్వరమ్మగార్లు మహిళోద్యమమును గూర్చి ఉపన్యసించిరి. మూడురోజులున్ను సూర్యోదయజ్ఞము జరిగెను. స్వ. వి.

మార్కాపురంతాలూకా ప్రథమ యువజన మహాసభ

మార్కాపురం, ఫిబ్రవరి 19: కర్నూలుజిల్లా యువజన సంఘం కార్యదర్శి జనాబ్ ఎస్. ఎ. గఫూర్ వారి అధ్యక్షతన మార్కాపురం తాలూకా ప్రథమ యువజనమహాసభ త్రిపురాంతకేశ్వరక్షేత్రంలో ఈ నెల 12 వ తేదీన జరిగింది. నుద్రాసుభాషణ సభ్యులు శ్రీ పులుపుల శివయ్య గారు ఆంధ్రరాష్ట్రం విషయంలో తమపార్టీ వైఖరినిగురించి, భాషాసీమ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టుదీక్షా హామీలు ఇవ్వవలసిన అవసరం గురించి సవిస్తరంగా ప్రసంగించారు. తిరుణాలకు వచ్చిన ప్రజలలో సుమారు 8,000మంది ఈ సభకు హాజరైనారు. ఆధ్యక్షులు జనాబ్ నజూర్ వారు ప్రసంగిస్తూ ప్రభుత్వం అవసరంగా చేస్తున్న ఖర్చులను నిరుద్యోగం గురించి పందికొండ మొదలయిన ప్రాంతాల్లో అవసరాన్ని వివరించారు. (స్వ. వి.)

ఆదోనిలో అగ్నిప్రమాదం

ఆదోని, ఫిబ్రవరి 20: ఈపట్టణంలో బస్సుస్టాండుకు దగ్గర సుమారు 20, నేదర ఇండ్లు, 18 మంగలిషాపులు సుమారు 11 గం. లకు అకస్మాత్తుగ నిప్పంటుకొని భస్మమైపోయినవి. అగ్నిప్రమాద నివారణలోనివారు వెంటనే మంటలను శాంతింపచేసిరి. ప్రాణనష్టమేమీ లేదు. సుమారు 80 వేల ఆస్తినష్టముండునని భావించుచున్నారు. (స్వ. వి.)

అక్కన్నగారిపల్లెలో అగ్నిప్రమాదం

చిత్తూరు, ఫిబ్రవరి 20: చిత్తూరు తాలూకా అక్కన్నగారిపల్లె గ్రామంలో ఈ నెల 17 వ తేదీ సాయంకాలం 5 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి 85 ఇండ్లకుపైగా భస్మమై పోయినవి. సుమారు 7 వేల రూపాయల వరకు ఆస్తి నష్టమైనట్లు తెలిసినది. చిత్తూరు నుంచి ఫైర్ సర్వీస్ వారు సమాచారం తెలియగానే ఆ గ్రామానికి వెళ్లి కొంతవరకు సహాయం చేశారు (స్వ. వి.)

సభలు - సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర గాడిపెట్టె బలిజ కళ్లు గీత వారల సంయుక్త మహాజన సభ భీమవరంలో యీ నెల 26వ శ్రీ బి. గౌడ్ గారి అధ్యక్షతన జరుగగలదు ఏనుకబడిన జాతుల వారందరూ ఖచ్చితంగా హాజరవ్వాలని ఆహ్వాన సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమండ్రి రోడ్లు అభివృద్ధి

ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి శంకరరెడ్డిగారి హామీ

రాజమండ్రి, ఫిబ్రవరి 19: రాజమండ్రి రోడ్లు అభివృద్ధి కార్యక్రమం గురించి ప్రభుత్వం పరిశీలించగలదనీ, త్వరలో ఆంధ్రరాష్ట్ర ఏర్పడనున్న యీ పరిస్థితులలో భారీ పథకాలకు ప్రభుత్వం భయం మంజూరుచేసే అవకాశం లేదనీ, స్థానిక పురపాలక సంఘంవారు సమర్పించిన సమస్యా పత్రానికి సమాధానంగా మంత్రి శంకరరెడ్డిగారు ఈవేళ ఇక్కడ చెప్పారు.

శుద్రాసు ప్రభుత్వ స్థానిక పరిపాలక శాఖామాత్యులు గౌ॥ శ్రీ కాయకంటి శంకరరెడ్డిగారి నేతృత్వం రాజమహేంద్రవరం పురపాలక సంఘం వారు పౌరసన్మానము జరిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పురపాలక సంఘ కార్యాలయములో చైర్మన్ శ్రీ యన్నమూరి వెంకయ్య చౌదరిగారు తేనీటివిందు చేశారు. ఈ విందుకు మున్సిపల్ కౌన్సిలర్లు పురపెద్దలు పలువురు అహూతులైవచ్చారు. వచ్చిన వారిలో ముఖ్యులు శ్రీ మారిన సరసన్న (జిల్లాబోర్డు ప్రెసిడెంటు), శ్రీ నూరి శెట్టి వెంకటస్వామినాయుడు (వైస్ ప్రెసిడెంటు), డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు (మున్సిపల్ చైర్మన్), శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య, శ్రీ కొల్లూరి సూర్యప్రకాశరావు, శ్రీ బొడుపాటిరామలింగము, శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు, శ్రీ నీలుకొండ వెంకటరామారావుగారుకూడ గలరు.

మంత్రిగారి గౌరవార్థగట్టు రోడ్డు, మెయిన్ రోడ్డు చైర్మన్ గారుమాట్లాడి వాటిని వెంటనే అభివృద్ధి చేయవలసిన అవసరమును గురించి నొక్కజెప్పారు మంత్రిగారు సహృదయతతో వ్రాలో చిస్తామన్నారు.

పురపాలక సంఘ సభ్యుల పత్రమును చైర్మన్ డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావుగారు (సంక్షేమశాఖ జాతీయ గీతవాద్యానంతరం) తెలుగున ఘనమైన సమర్పించారు. రాజమహేంద్రవరం చారిత్రకతను స్పర్శిస్తూ విజ్ఞాన కేంద్రము శాశ్వతస్థితి నిలయముగా ఎన్నదగు వాటికలుంచి ప్రభుత్వ ఆధీన కవిపండితులు కవిసార్వభౌము కృష్ణమూర్తిశాస్త్రిగారివరకూ (యీ నాటి వరకూ) గల ప్రముఖుల్ని ఉటంకిస్తూ, గౌరవనీయులు శంకరరెడ్డిగారి దేశభక్తియుక్త త్యాగనిరతి మన్నించి పత్రం సమర్పించారు. ఈ పట్టణ ప్రజలకు అత్యావశ్యకములయిన మౌలిక రోడ్డు వెడల్పుచేసే ప్రణాళిక నుంచినీటి సమృద్ధి పరిఫరా ప్రణాళిక, మురుగు నీటి కాల్వలు, కూరగాయల మార్కెట్ల అభివృద్ధి హైస్కూలు భవనములు విస్తరణ, గోదావరిగట్టురోడ్డు వెడల్పుచేసి తారురోడ్డుచేయు పథకములు, యిప్పుడు ప్రభుత్వ పర్యటనలో వున్నవనీ, వాటిని త్వరలో ఆదుకుందామని, అనులు జరిపించవలసినదని పురపాలక సంఘంవారు తమ సమ్మానపత్రములో మంత్రిని కోరారు. మంత్రి శంకరరెడ్డిగారు సమాధానమిస్తూ, రాజమండ్రి చారిత్రక పట్టణమూ, విజ్ఞాన కేంద్రమూ, కవిసార్వభౌములు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారివంటి వారి నివాసస్థానము అయి ఎంతో పవిత్రమైనదన్నారు. జనాభా పెరిగిన కొలదీ-పౌరసౌకర్యముల అవసరం అంతియో హెచ్చుతున్నదనీ మునుపటికాల్వల అవసరము అత్యంతము ముఖ్యమనీ చెప్పారు. రాష్ట్రములో వి 80-90 మున్సిపాలిటీలలో మంచినీటి సౌకర్యము పుష్కలంగా వున్నవి చాల తక్కువన్నారు. ఆదాయంవృద్ధి అయితేగాని, వసతులు ఎక్కువచేయుటకు వలనుపడదు! ప్రజలకు పన్నుల భారము ఎక్కువ చేయకుండా ఆదాయ మభివృద్ధి చేయుటలేదన్నారు.

"పదార్థము శీఘ్రగతిలో పెట్టగలంతలు కాలాకాలు కాలాకాలే నీటిఎద్దడివల్ల బాధపడుతున్నవి. రాయలసీమ ప్రతిష్ఠలోటుతో నే వున్నది. నీటిసప్లయి విషయములో ఈ పరిస్థితి చాల శోచనీయంగా వున్నది" అని తమ విచారమును వెల్లడించారు.

ఆంధ్రరాష్ట్రము త్వరలో రాబోతున్నది. విడిపోయేటప్పుడు ఉమ్మడి రాష్ట్రమునుంచి యిచ్చిన పనులకు అంతగా సహాయము చేయుటకు వీలుపడదు కొత్త రాష్ట్రములో యీ పనులకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి జరుగుతూవుండాలన్నారు. మిల్లురుడ్డల పోటీతో ఆర్థికంగా దురవస్థలపాలై ఆటమటిస్తూవున్న 29 లక్షల చేనేత పనివారిపట్ల తమ జాగరూకత చెల్లదించారు. స్వాతంత్ర్య సముపార్జనకుముందూ-తర్వాతి మనదేశ పరిస్థితిని సమీక్షించి 500 సంస్థానములు కూడిన యూనియన్‌లో సంఘటితం చేయుట మహాఘనకార్యమని నొక్కివక్కాణించారు. అనేక భాషలతో, కులమత తత్వములతో మన దేశము కలకలలుకూడుతే కనందిన యిబ్బందుల సమీక్షించారు కమ్యూనిటీ ప్రాజెక్టులకలజరిగిన ప్రజోపయోగ కార్యములు సభికులంతా మెచ్చారు.

పురపాలక సంఘ సభ్యుల పత్రములో కోరిన విషయములలో, పీడైనంతవరకు సహాయమునుచేయ ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు.

చైర్మన్ వందనములతో, జాతీయ గీత గానముతో సభ ముగిసి, మంత్రిగారు మోటారులో ప్రయాణమై మద్రాసు వెళ్లారు. (స్వ. వి.)

అమలాపురం రాక

స్కూలు అభివృద్ధి ఉపాధ్యాయుల విజ్ఞప్తి

అమలాపురం, ఫిబ్రవరి 19:— మద్రాసు స్థానికపరిపాలనా శాఖామాత్యులు శ్రీ శంకరరెడ్డిగారు యీ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక బోర్డుహైస్కూలు ఉపాధ్యాయులు నిన్న వుదయం ఆయన గారి వార్తం విందు చేశారు బోర్డుహైస్కూలు ప్రధానోపాధ్యాయులు భీమడి పాటి వెంకటేశ్వర్లుగారు మంత్రిగారికి స్వాగతం చెప్పి ఉపాధ్యాయుల తరఫున స్వాగతపత్రం సమర్పించారు. హైస్కూలు దినదినాభివృద్ధి చెందుతున్నదని కనుక సమీపంలోవున్న 5 ఎకరాల స్థలాన్నీ, హైస్కూలుకు సంక్రమింపచేసేయేర్పాటు చెయ్యాలనీ, హైస్కూలు లో 200 మంది విద్యార్థినులున్నారు గనుక వారికి ప్రత్యేక హైస్కూలు ఏర్పాటు చేయించాలనీ, హైస్కూలు పరిసరాలకు పరిశుభ్రత మొదలయిన వాటిని వేలయినంతత్వరలో ఇప్పించాలనీ ఆ స్వాగతపత్రంలో అర్థయించబడింది మంత్రి శంకరరెడ్డిగారు ఆ స్వాగతపత్రానికి సముచితరీతిన సమాధానం చెప్పారు. ఈ సందర్భంలో మంత్రి శంకరరెడ్డిగారు హైస్కూలు ఆవరణలో జాతీయపతాకోత్సవం జరిపారు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతాభివందనాలతో సమావేశం సమాప్తమయింది. అతిథులు మంత్రి రామచంద్రపురం వెళ్ళారు.

మంత్రి శంకరరెడ్డిగారు కోనసీమ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు పి. సత్యనారాయణరాజుగారు వెంటరాగా ఈ నెల 17-వ తేదీన ఇక్కడికి వచ్చారు. కోనసీమ కోఆపరేటివ్ బ్యాంకుపద్ధతి కథా వెంకట్రావుగారు మంత్రిగారికి స్వాగతమిచ్చారు. ఆతరువాతి ఆ బ్యాంకులో జరిగిన సభలో మంత్రి, అయిన తోడ చిచ్చ వారు పాల్గొన్నారు.

అమలాపురం పురపాలక సంఘం తరఫున చైర్మన్ కలవకొలను కృష్ణమూర్తిగారు, కౌన్సిలర్, పట్టణకాంగ్రెసు సంఘాల తరఫున కిరణ్ చంద్రమౌళిగారు, మామిడికుదురు పంచాయితీబోర్డుతరఫున కె. సూర్యనారాయణగారు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

మంత్రిగారి అభివందనాన్ని ఎం. లక్ష్మీపతిగారు కొనుగ్రహించిన పద్యాలు చదివారు.

కొబలకేశరం ఇరుకు బారులలో పుష్పప్పటికీ మంచినీళ్లు సప్లయిచేసే ప్రణాళిక లేకపోవటంవల్ల యీ పట్టణంలో అనేకమంది రోగవ్యాధికి గురవుతున్నారనీ, మంచినీళ్ళ సప్లయి ప్రణాళిక అమలుజరపడానికి, మంచి బోర్డులు చేయించడానికి, స్థానికబోర్డు హైస్కూలును పురపాలక సంఘం వారికిప్పించడానికి తగుచేర్పాటు జరిపించమని పురపాలకసంఘంవారు సమర్పించిన స్వాగతపత్రంలో వున్నది.

తమకు తగిన స్వాగతమిచ్చినవారి కందరికీ కృతజ్ఞత తెలుపుతూ మంత్రి యిలా సమాధానం చెప్పారు:

"ప్రయాణంలో అనుకోకుండా కొంత ఆలస్యమయినందుకు మీరు నన్నుక్షమించవలె నిజానికి ప్రజాప్రతినిధులు మంత్రులు ప్రజల అభిమతం ప్రకారం వ్యవహరించడానికి అక్కడకక్కడ విధిగాఆలస్యపోక తప్పనందువల్ల యీ విషయంలో వారికిగల సంతోషస్వేచ్ఛ వుండవనుకొంటాను.

ఈ ప్రాంతంలోని ప్రజలింతకాలం పడడం వారు చాలా బాధపడ్డారని కనుక మంచినీటిసప్లయి ప్రణాళికల విషయం పునఃపరిశీలించి మీ పట్టణ ప్రణాళికకు ప్రాధాన్యం లభించే ఏర్పాటు చేయిస్తాను ప్రజోపయోగకర కార్యక్రమాలను అమలుజరిపే నిమిత్తం ప్రభుత్వంవద్ద ప్రస్తుతం తగిన నిధులు డబ్బు లేకపోవడం కనిపించినా విచారిస్తున్నాను." స్వ. వి.

పెద్దాపురం రాక

పెద్దాపురం, ఫిబ్రవరి 19: పెద్దాపురానికి మంచి నీళ్ళు సప్లయిచేసే ప్రణాళికను వెంటనే అమోదించమనీ, పురపాలక సంఘ భవన నిర్మాణానికి ధనం మంజూరు చెయ్యమనీ కోరుతూ స్థానిక పురపాలక సంఘంవారు మంత్రి శంకర రెడ్డిగారికి సమ్మాన పత్రం సమర్పించారు.

మంత్రి శంకరరెడ్డి పెద్దాపురం ఆర్యవైశ్య పత్రం సందర్శించిన సందర్భంలో ఈ సమ్మాన పత్రం యీ వేళ సమర్పించ బడింది అంతకుముందు సామర్లకోట సంస్థానాధీశోత్తమ తిరుపతి వారి కళాశాల ఆవరణలో మంత్రిగారికి సభ్యత్వ విషయమై ఆహ్వానం ఇచ్చారు. ఈ సందర్భంలో మంత్రి శంకరరెడ్డిగారు హైస్కూలు ఆవరణలో జాతీయపతాకోత్సవం జరిపారు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతాభివందనాలతో సమావేశం సమాప్తమయింది. అతిథులు మంత్రి రామచంద్రపురం వెళ్ళారు.

మంత్రి శంకరరెడ్డిగారు కోనసీమ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు పి. సత్యనారాయణరాజుగారు వెంటరాగా ఈ నెల 17-వ తేదీన ఇక్కడికి వచ్చారు. కోనసీమ కోఆపరేటివ్ బ్యాంకుపద్ధతి కథా వెంకట్రావుగారు మంత్రిగారికి స్వాగతమిచ్చారు. ఆతరువాతి ఆ బ్యాంకులో జరిగిన సభలో మంత్రి, అయిన తోడ చిచ్చ వారు పాల్గొన్నారు.

అమలాపురం పురపాలక సంఘం తరఫున చైర్మన్ కలవకొలను కృష్ణమూర్తిగారు, కౌన్సిలర్, పట్టణకాంగ్రెసు సంఘాల తరఫున కిరణ్ చంద్రమౌళిగారు, మామిడికుదురు పంచాయితీబోర్డుతరఫున కె. సూర్యనారాయణగారు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

మంత్రికి అభివందనాన్ని ఎం. లక్ష్మీపతిగారు కొనుగ్రహించిన పద్యాలు చదివారు.

కొబలకేశరం ఇరుకు బారులలో పుష్పప్పటికీ మంచినీళ్లు సప్లయిచేసే ప్రణాళిక లేకపోవటంవల్ల యీ పట్టణంలో అనేకమంది రోగవ్యాధికి గురవుతున్నారనీ, మంచినీళ్ళ సప్లయి ప్రణాళిక అమలుజరపడానికి, మంచి రోడ్డులు చేయించడానికి, స్థానికబోర్డు హైస్కూలును పురపాలక సంఘం వారికిప్పించడానికి తగుచేర్పాటు జరిపించమని పురపాలకసంఘంవారు సమర్పించిన స్వాగతపత్రంలో వున్నది.

తమకు తగిన స్వాగతమిచ్చినవారి కందరికీ కృతజ్ఞత తెలుపుతూ మంత్రి యిలా సమాధానం చెప్పారు:

"ప్రయాణంలో అనుకోకుండా కొంత ఆలస్యమయినందుకు మీరు నన్నుక్షమించవలె నిజానికి ప్రజాప్రతినిధులు మంత్రులు ప్రజల అభిమతం ప్రకారం వ్యవహరించడానికి అక్కడకక్కడ విధిగాఆలస్యపోక తప్పనందువల్ల యీ విషయంలో వారికిగల సంతోషస్వేచ్ఛ వుండవనుకొంటాను.

ఈ ప్రాంతంలోని ప్రజలింతకాలం పడడం వారు చాలా బాధపడ్డారని కనుక మంచినీటిసప్లయి ప్రణాళికల విషయం పునఃపరిశీలించి మీ పట్టణ ప్రణాళికకు ప్రాధాన్యం లభించే ఏర్పాటు చేయిస్తాను ప్రజోపయోగకర కార్యక్రమాలను అమలుజరిపే నిమిత్తం ప్రభుత్వంవద్ద ప్రస్తుతం తగిన నిధులు డబ్బు లేకపోవడం కనిపించినా విచారిస్తున్నాను." స్వ. వి.

కరువు బాధితులకు ప్రభుత్వ సహాయం

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు అభ్యర్థన

ఏలూరు, ఫిబ్రవరి 18: పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు, కొవ్వూరు, భీమవరం, పిఠాపురం, పోలవరం తాలూకాల నియోజక వర్గాలను పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘంవారు ఈ నెల 16 వ తేదీన శ్రీ అబ్బూరి బాపినీడుగారి అధ్యక్షతన కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన సభా సమావేశంలో పరిశీలించి ఆమోదించారు. కొవ్వూరు, పోలవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, చింతలపూడి తాలూకాలలో వర్షాభావంవల్ల ఇబ్బందిపడుతున్న వ్యవసాయకూలీలు, గీతపనివారలకు సముచితరీతిన సహాయపడవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేశారు.

త్వరలో నిర్మించబడనున్న జిల్లా బోర్డు భవనానికి జిల్లా బోర్డు ప్రథమాధ్యక్షులు శ్రీ దండు నారాయణరాజదివంగత అని పేరు పెట్టవలసిందిగా జిల్లాబోర్డు వారిని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు వ్యవసాయ కూలీల కనీస వేతనం విషయంలో మద్రాసు ప్రభుత్వానికి తగు సలహాలిచ్చే నిమిత్తం త్రియుతులు అల్లూరి బాపినీడు, చింతలపాటి సీతారామదరం ద్రయారావు, పంబూరి శ్రీనివాసరావు, పి. బి. రంగాచార్యులు, గారపాటి వెంకటస్వామి

ఆంధ్రరాజధాని సమస్యపై తమిళుల ఒత్తిడి: కేంద్రప్రభుత్వమైఖరిమారకూడదు

గుంటూరు బహిరంగసభలో ప్రకాశం పంతులుగారి ప్రసంగం

ఆంధ్రరాజకీయాలలో నూతనాధ్యాయప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 21 : "ఆంధ్ర రాజకీయాలలో నూతనాధ్యాయం ప్రారంభం కానున్నది అయితే, అది ఎలా వుంటుందో నేనివ్వడు వివరింపలేను," అని ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న సాయంకాలం గాంధి పార్కులో పిడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెసు నాయకులతో తాము జరిపిన సంప్రతింపులనుగురించి ప్రస్తావిస్తూ అన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మబలిదానంగురించి ప్రస్తావిస్తూ తత్ఫలితంగానే ఆంధ్రప్రజలలో నూతనోత్సాహం, యీ నాడు పొటమరించిందన్నారు ఒక్క కమ్యూనిస్టులు మినహా ఆంధ్రులందరు శ్రీరాములుగారి ఆశయాలప్రకారం ముదాసును ప్రత్యేకమైనరాష్ట్రంగా యేర్పాటు చెయ్యాలని వాంఛిస్తున్నారన్నారు.

కమ్యూనిస్టుపార్టీ వర్కర్లు ఎంతమంది ఉన్నారు? అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు ప్రజలలో చాలవరకు పలుకుబడి పోయినందువలనకూడ శ్రీరాములు గారి కారణమని శ్రీ ప్రకాశంగారు ప్రకటించారు.

పార్టీ అధ్యక్షులు శ్రీ పడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి శ్రీ బి. సీతారామయ్యగారలు పలువురు పార్టీ సభ్యులు ఘనమైన స్వాగతం యిచ్చారు. సభ్యులతో కొంతతి యిష్టాగోష్ఠి జరిపిన తరువాత నిన్నరాత్రి పట్టణ ప్రజా పోషలిస్టుపార్టీ వర్కర్ల సభలో శ్రీ ప్రకాశంగారు వుపన్యసించారు

ఆంధ్రప్రజల సుతేజపరచి, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆత్మార్పణంచేసిన శ్రీ పొట్టి శ్రీరాములుగారికి అంజలి ఘటించి ఆంధ్ర ప్రజలలో యీనాడు నూతనోత్సాహం ప్రస్ఫుటమౌతున్నదని యీ ఉత్సాహానికంతకు కారణం శ్రీ పొట్టి శ్రీరాములు గారేనని శ్రీ ప్రకాశంగారు ప్రకటించారు.

దక్షిణాఫ్రికా ప్రజారక్షణబిల్లుకు సెనేట్ ఆమోదం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 20 : దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజారక్షణ బిల్లును సెనెట్ నేడు ఆమోదించింది. 83 మంది అనుకూలంగానూ, కార్మికుల, ఆఫ్రికనుల ప్రతినిధులు ప్రతిఘటించారు ఈ బిల్లుకింద రాష్ట్ర గవర్నర్లు ఎక్కడైనా అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించే అధికారం లభిస్తుంది. దక్షిణాఫ్రికా సత్యాగ్రహాన్ని అణచివేయటానికి ప్రతిపాదించబడ్డ ఈ బిల్లును పార్లమెంటు ఫిబ్రవరి 16 న ఆమోదించింది.

కృత్రిమ ఔషధాల ఉపయోగ నిరోధం

శ్రీ ఎస్. పి. సేన్ ఉద్బోధ

పాట్నా, ఫిబ్రవరి 20 : మందులు తయారుచేసేవాళ్లు పంథుంయొడల తమకు గల బాధ్యతను గుర్తించి కృత్రిమ ఔషధాల అమ్మకాన్ని నిరోధించాలి మందుల పారిశ్రామికులతోను పోలీసులతోను కలిసి పంథానికి కలిగే ఉపద్రవాన్ని వారు తొలగించాలి." అని బెంగాలు కెమికల్, ఫార్మాస్యూటికల్ వర్క్స్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. డి. సేన్ నేడు యిక్కడ హెచ్చరించారు:

బీహారు ఔషధ నిర్మాతల, విక్రేతల సభలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ సేన్ ఇంకా యిలా అన్నారు: "విచక్షణలేకుండా క్రిమిసంహారక ఔషధాలను, సల్ఫాడ్రగ్గులను ఉపయోగించకూడదు వీటి ఉపయోగాన్ని చాలా వరకు తగ్గించి వేయాలి

ఇంతవరకు మందులను తయారుచేసేవారు, మందులమాపులు జాతీయ వ్యవస్థలో ప్రముఖపాత్ర వహించలేదు వీరి యొడల పాత ప్రభుత్వంవారు అశ్రద్ధ చూపుతూవచ్చారు. వారి వాణిజ్య విధానంలో అంతర్యగంగా వారు యిలా చేశారని విశ్వసిస్తున్నాను ఇప్పుడు మందులతయారుకొణాలవారు జాతీయ జీవనంలో సముచిత మైన పాత్ర వహించాల్సిన సమయం వచ్చింది.

ఔషధాలు చేసేవారు, ఔషధాలను విక్రయించేవారు సాంఘిక క్షేమానికి కృషి చేయ వలయ్యే బాధ్యతను కల్పించే కర్తవ్యం ప్రభుత్వంపై వున్నది.

ప్రభుత్వం కొన్ని చట్టాలు చేసినంత మాత్రమున సరిపోదు ఈ చట్టాలను అమలుచేయడానికి తగిన యేర్పాట్లు చేయాలి కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలవారు తగిన చట్టాలను అమలు చేయాలి. ప్రభుత్వంలో యోగ్యతగల ఔషధ నిర్మాతలను నియమించాలి

ఇతర దేశాల్లో వైద్యశాస్త్రము, మందులను తయారుచేసే అమ్మకశాస్త్రము సమంగా అభివృద్ధి అవుతూ వచ్చాయి. భారత దేశంలో యిలా జరగలేదు ఇందువల్ల రెండుశాస్త్రాలు వెనకబడిపోయినవి. ఈ ఉదాసీనతకు పరస్పర సహకార భావమునను, సమన్వయ భావమునను వ్యవహరించి నప్పుడే జనసామాన్యానికి ప్రయోజనకరమైన సేవచేయు వీలవుతుంది."

ఆంధ్రరాష్ట్రంలో గంజాం కోరాపుట్టి జిల్లాలు చేరాలి

విజయనగరం సభ తీర్మానాలు

విజయనగరం, ఫిబ్రవరి 20 : "1936 లో ఒరిస్సా రాష్ట్రం ఏర్పరుస్తున్నప్పుడు నిర్వివాదమయిన ఆంధ్రప్రాంతం 18,000 చదరపు మైళ్లు విస్తీర్ణం 10 లక్షల ఆంధ్ర జనాభా వున్న గంజాం, కోరాపుట్టి జిల్లాలు కేవలం ఒరిస్సా రాష్ట్రం చిన్నదయిపోతుందనే పాకుతో ఒరిస్సాలో కలిపివేయబడినవి. నాడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడేటప్పుడు తిరిగి ఈ జిల్లాలు తెలుగు దేశంలో కలిపివేయబడగలవనికూడా ప్రభుత్వం వాగ్దానం ఇచ్చింది ఆంధ్రరాష్ట్ర స్థాపన జరుగనున్న ఈ నాడు ఆ వాగ్దానాన్ని అమలుపరచి ఈ రెండు జిల్లాలను మాతన ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలి" అంటూ మొన్న ఇక్కడ జరిగిన ఒక పౌర సభలో తీర్మానించారు

సభ స్థానిక ఛేంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యాన జరిగింది. ప్రవాసాంధ్ర నాయకులు సర్దార్ శ్రీపాద వంకటేశ్వర్లుగారు ప్రసంగిస్తూ ఒరిస్సాలోని ఆంధ్రులు ఎలిమినంగా ఇక్కట్లకు లోనవుతున్నదీ సుదీర్ఘోపన్యాసంలో వివరించారు.

ప్రస్తుతం కోరాపుట్టి జిల్లాలో వుంటున్న రాయిగడ, గుణపూరుతాలూకాలను కళహంతి జిల్లాలో కలిపి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి కోరాపుట్టి జిల్లా ఎప్పటికయిన తెలుగు దేశంలో కలిసిపోతుందని ఒరియాలకు అనుమానంగా వుండడంవల్ల ఈ రెండు తాలూకాలూ కళహంతి జిల్లాలో కలిపివేసి తద్వారా రాష్ట్రంలో వుంచుకుందామని ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ ప్రయత్నాన్ని కోరాపుట్టి లోని ఆంధ్రులూ, ఆంధ్రదేశంలో ఆంధ్రులూ ఎదుర్కొనవలసివున్నదని శ్రీ వెంకటేశ్వర్లుగారు ఉద్ఘాటించారు.

సభకు శ్రీ ఎస్. లింగమూర్తిగారు అధ్యక్షత వహించారు. త్వరలో నే గంజాం, కోరాపుట్టి తృతీయ ఆంధ్ర మహాసభ విజయనగరంలో ఏర్పాటు చేయుటకు శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ బూర్లుల రామకృష్ణారావు, విజయనగరం రాజావార్లను ఈ మహాసభకు ఆహ్వానించుటకుకూడా తీర్మానించారు

శ్రీ వారణాసి కాలయ్యగారి అభివందనములతో సభ ముగిసింది. స్వ. వి.

వైద్యంలో క్రయ విక్రయాలు కూడదు

అది కేవలం సంఘ సేవాకార్యక్రమమేనని బెవాన్

బొంబాయి, ఫిబ్రవరి 20 : ఈ నాడు వైద్యం అనేది క్రయ విక్రయాలకు లోనయ్యే వ్యాపారవస్తువు కాదు. అది సంఘానికి సాంఘిక యోగంలో సమకూర్చబడవలసిన సంఘ సేవాకార్యక్రమం మాత్రమే" అని బ్రిటిష్ వారి పక్ష కార్మిక జాయకుడు శ్రీ వాన్ నేడిక్కడ గ్రాంట్ మెడికల్ కాలేజిలో మాట్లాడుతూ హెచ్చరించారు

(బ్రిటిషు లేబర్ ప్రభుత్వంఆయుధ నిర్మాణానికి కావలసిన ధనం కోసం తీయవలసిన ప్రణాళికలో ఉచిత వైద్య సహాయ కార్యక్రమాన్ని రద్దుచేయగా దానికి నిరసనగా మంత్రి పదవికి రాజీనామా చేసిన జాన్ బెవాన్ గారు)

భారతదేశంలో ప్రణాళిక పెట్టబడ్డ ఆరోగ్యశాఖ సభ కొన్ని గురించి ప్రస్తావిస్తూ ఆసభ కాలం సంకుచితంగా ఉండిపోవడమనీ, వాటి విజయం అనేది ఎంతవరకు విస్తరింపబడతాయి అన్న విషయంమీద ఆధారపడి ఉన్నదనీ, భారత దేశపు సభకం మూలకూ త్రంలో సత్యంగా ఉన్నదనీ కొనాకొఅన్నారు.

ఇండియా నాణెములో ఇప్పటి జీతాలే ఇవ్వాలి

లేకపోతే సంస్థానమంతటా సమ్మె సంకల్పం

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : ఉస్మానియా నాణేలు చలామణినుంచి రద్దుకానున్న ఏప్రిల్ 1 న తేదీలగాయకు పనివారందరి జీతాలూ ఇప్పుడు ఉస్మానియా నాణేలలో ఇస్తున్నంతే మొత్తమే ఇండియా నాణేలలో ఇవ్వడానికి ప్రభుత్వంవారూ, ప్రైవేటు సంస్థల యజమానులూ సమ్మతించని పక్షంలో సంస్థాన వ్యాప్తంగా సమ్మె జరిగే సంభవమున్నట్లు పోలీసిస్టు ప్రాబాపత్యం క్రింద ఉన్న సంస్థాన మజ్దూర్ సంఘాధ్యక్షుడు బి యస్. మహాదేవ సింగుగారు నేడు సూచించారు.

బ్రాంచి పోస్టాఫీసు స్థాపన

యాదగిల్లు, ఫిబ్రవరి 19 : అనంతపురం పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జనాబ్ సయ్యద్ మహబూబ్ గారు యిక్కడ ఒక బ్రాంచి పోస్టాఫీసును యీ నెల 11 న స్థాపించారు.

ఆంధ్రగాన కళా పరిషత్తు

రాజమండ్రి, ఫిబ్రవరి 19 : ఆంధ్ర గానకళా పరిషత్తు వజ్రోత్సవ వార్షిక సభ ఈ నెల 15న తేదీన జరిగింది. సమావేశములో కార్యదర్శి బి వెంకట, ఆడిటు రిపోర్టు ఎకగ్రీవముగా అంగీకరించబడినవి. ముత్తిము సభ్యులు పరిషత్తులో 204 మంది, గత రెండు మాసములలో రేగాన సభలు జరిపించారు. సంగీతపాఠశాలలో 15 మంది విద్యార్థినులున్నారు. గాయక మహారులు శ్రీముక్తుస్వామి దీక్షితులు, త్యాగరాజుల వర్ధంత్యుత్సవములు జరుపబడెను. ఈ క్రిందివారు నూతన కార్యనిర్వాహక వర్గముగా ఎన్నికయినారు.

అధ్యక్షులు, చాయప్ప (అధ్యక్షులు) డాక్టర్ కనకరాజు (వైస్ప్రెసిడెంట్) డాక్టర్ భాస్కరరాజు రామచంద్రరావు (ఉపాధ్యక్షులు, శ్రీ దేవతి రామమోహనరావు శ్రీ ఓ. వెం. జగన్నాథాచార్యులు (కార్యదర్శులు) శ్రీ కక్కిరాల ఆత్మారాం (కోశాధిపతి) శ్రీయుతులు కంచుమర్తి పార్థసారథి- జ వరదరావు (ధర్మకర్తలు) మరి పదిమంది సభ్యులు (1) ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారుగారు, 'భారతజాతీయగానపాట్య-పాటక పరిషత్తు' అధ్యక్షులు గా ఎన్నికయిన పందర్భములో వారిని అభినందిస్తూ ఒక తీర్మానం, సంగీత కళానిధి, ఉత్సాహకులు ఆచార్యద్వారం వెంకటస్వామి నాయుడు గారికి అఖిలభారత కర్నాటక సంగీత-వాద్య బహూకృతి యివ్వబడినందుకు వారిని అభినందిస్తూ మరొక తీర్మానం చేశారు

సంతాప సభ

రాజమండ్రి పట్టణ వాణిజ్య మండలిచారిచే యేర్పాటు చేయబడిన పుర జనుల సభా సమేతము ఈ నెల నాయం కాలం 5-30లకు, తిరుపతి రాయ కాంగ్రెసు భవనములో శ్రీ వన్నెటి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది

పట్టణ వాణిజ్యమండలి-బట్టల వర్తక సంఘము- ఎలెక్ట్రికు కాంట్రాక్టర్ల సంస్థల అధ్యక్షులుగా అనుపను సేవ చేసిన పురప్రముఖులు, శ్రీ కే. తడపత్రి చెందు పున్న య్య ప్రసిద్ధిగారి అకాలమరణమునకు సంతాపమును వెలిబడిస్తూ, వారి కుటుంబమునకు పురజనుల పానుభూతి తెలుపుతూ తీర్మానమును శ్రీ వత్సా సుబ్రహ్మణ్యంగారు ప్రతిపాదించారు.

ఆ తీర్మానమునకు ఏకీభవిస్తూ డాక్టర్ ఎ బి: నాగేశ్వరరావు (మున్సిపల్ వైస్ఛైర్మన్), లజపాలపంకటప్పారావు బాలజానుకు రామమోహనరావు (వాణిజ్య మండలి ఉపాధ్యక్షులిరువురూ), అరవపంకటప్పాను, మంచిరాజు చంద్రశేఖరం, కూ మి డి అప్పారావు, అప్పనపరం గారావు, బాగవరపు శేషగిరిరావు, చిత్రపు సుబ్బారావు, డాక్టర్ వి. వి. ఆర్. దీక్షితులు, పైడిమర్రి సత్యనారాయణమూర్తి, పంకెట్టు పంకజపార్వతీశంగారు మాట్లాడుతూ శ్రీ పున్నయ్యగారు పక్షక సంఘము నకు చేసిన అమూల్య సేవనూ- వారిదార్శనికత్వమును, సహనశక్తి, సహకార భావములను ప్రశంసించారు. పౌరు భూతి తీర్మానమునుపళ్ళబ్రుముగా లేచినుంచుని ఆమోదించారు.

రు 25000లు ఖరీదుగల నల్లమందు పట్టు బడుట

రాజమండ్రి అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ సి. లక్ష్మీనారాయణ, రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టరు రామరత్నసింగు, పెట్టీ ఆఫీసరు సుబ్బరాజు, డ్రైవరు రామ సుబయిన్సెన్ కర్రు వెంకటేశ్వరరావుగార్ల సహాయముతో, రామచంద్రపురం తాలూకా రామచంద్రపురము గ్రామములో ఈ నెల 15వ తేదీన వాడిచేసి- 48 కేజీల 24 తులములు తూనికగల నల్లమందునూ, 20 గాలన్ల సారాయి కాచే ఊటయంత్రాన్నూ, 8 గాలన్ల 83 డ్రామములు సారాయినూ, సారాకాచే పరికరములనూ స్వాధీనము చేసుకుని కొందరిని అరెస్టు చేశారు.

స్వ. వి.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

క్రీడారంగం:

హిమాలయ పర్వతారోహణలో భారతీయులకు శిక్షణ

వేసంగిలో ఇవ్వడానికి హిమాలయ సంఘ నిర్ణయం: 3 వ టెస్టులో వెస్టిండీస్ పైచేయి

బొంబాయి, ఫిబ్రవరి 21 : భారతీయులకు పర్వతారోహణ క్రీడలో శిక్షణఇచ్చే నిమిత్తం ఈ వచ్చే, మే, జూన్ నెలలలో హిమాలయపర్వతాలకు మూడు ఆరోహణయాత్రలను ఏర్పాటు చేయటానికి ఢిల్లీలోఉన్న హిమాలయన్ సొసైటి నిశ్చయించింది. సైనిక ద్యోగులబట్టు ఒకటి మళ్లీ ఈ సంవత్సరం కూడా కనీసం శిఖరాన్ని (25 వేల అడుగుల ఎత్తు) ఎక్కటానికి ప్రయత్నించవచ్చును పంథూలీ (28 వేల అడుగులు), నందాదేవి (26 వేల అడుగులు) శిఖరాలకు మరి రెండుజట్టు వెడతవి. ఇవన్నీ న్యూఢిల్లీలయ్యే శ్రేణులలో ఉన్నవి.

వీటిల్లో పాలాసేవారు తమఖర్చులు తామే పెట్టుకుని, తమ దుస్తులను, సరంజామానూ తామే తెచ్చుకుంటారు యువజనులందరూ, ముఖ్యంగా కాలేజీల విద్యార్థులు, క్రీడావినోదక్లబ్బులలో సభ్యులు, శాస్త్రపరిశోధన సంస్థలలో పనిచేసేవారు ఈ యాత్రకు పోయాన్ని ఉపయోగించుకోవాలని హిమాలయన్ సొసైటీ కార్యదర్శి శ్రీ జి. డి. జోషీ విజ్ఞప్తిచేస్తున్నారు. వీటిలో అనుభవాన్ని సంపాదించుకుని నెగ్గినవారు ఎవరెస్ట్‌వంటి పెద్ద శిఖరాల ఆరోహణయాత్రలకు వెళ్లే అవకాశం లభిస్తుందని ఆయన తెలియజేశారు.

ఈ ఆరోహణ యాత్రలు దాదాపు నెలరోజులు పడతవి. పర్వతారోహణ క్రీడను స్వయంగా తెలుసుకునే అవకాశం భారతీయులకు కలిగిస్తుంది.

బ్రిటిష్ బృందం రాక

వచ్చే మే నెలలో ఎవరెస్ట్ శిఖరారోహణకు ప్రయత్నించ బోతున్న బ్రిటిష్ పర్వతారోహుల బృందం ప్రతినిధులిద్దరు, డాక్టర్ చార్లెస్ ఇవాన్స్, అల్ ఫ్రెడ్ గ్రెగోరీ మిన్నరాత్రి లండన్‌నుంచి విమానంలో ఢిల్లీకి వచ్చారు. మూడువారాలు రోజుల్లో వీరు నేపాల్ రాజధాని ఖాట్మండూ వెడతారు. మిగిలినవారు ఈ నెలాఖరుకు అక్కడికే వారికి కలుసుకుంటారు వారు మరో కొత్తరకపు ప్రాణవాయు యంత్రాలను తీసుకుని వస్తారు.

ఈ జట్టు నాయకుడు కర్నల్ జాన్ హంట్, డాక్టర్ ఇవాన్స్, అల్ఫ్రెడ్ గ్రెగోరీలు ఇంతకుముందు ఎవరెస్టు శిఖరం నాయకత్వాన వచ్చిన బ్రిటిష్ బృందాలలో ఉన్నారు.

5 వికెట్ల నష్టానికి వెస్టిండీస్ పైచేయి

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఫిబ్రవరి 21: ఇండియా వెస్టిండీస్ 3 వ టెస్టు పోటీలో 3 వ రోజయిన ఈనాడు వెస్టిండీస్ జట్టు 5 వికెట్ల నష్టానికి 280 పరుగులు చేసి ఇండియాకన్నా పైచేయి అయింది. వెస్టిండీస్ బాట్స్‌మన్ వీక్స్ వి జృంభించి 159 పరుగులు చేసి అవుటుకాకుండా వున్నాడు. 5½ గంటలసేపు ఆడిన ఆటలో అతడు 20 బౌండరీలను కొట్టాడు. ఇప్పటికి ఇండియాకు యెదురుగా ఇతడు ఆడిన 3 టెస్టు ఆటలలో యిది 6 వ సెంచరీ

అయితే వెస్టిండీస్ జట్టులో వీక్స్ మినహా పెద్ద స్కోర్లు లేవు కాబట్టి మేడీనిని వారిలో బాధించాడు. ఈ వేళ మధ్యాహ్నం వానవల్ల 22 నిమిషాల సేపు ఆట నిలిచిపోయింది.

మొదటి ఇన్నింగ్స్-ఇండియా 279; వెస్టిండీస్ — రే 15, పెరడో 3, వాల్కాట్ 80, వీక్స్ (అవుటుకాలేదు) 159, వారెల్ 81, గోమెజ్ మొత్తం 280.

ఇండియా బౌలర్లలో గుప్తే 3 వికెట్లనూ (రే, వాల్కాట్, వారెల్), ఘట్కార్ గోమెజ్ వీరాడ్ వండర్ పేరర్లనూ బాల్ చేశారు.

క్రికెట్ వృత్తిపరుడుగా మారడానికి హజారే నిశ్చయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఇండియా ఓపన్ క్రికెట్ జట్టు కెప్టెన్ విజయ హజారే వెస్టిండీస్ పర్యటనలో నే తనను వృత్తిపరుడుగా(ప్రొఫెషనల్) పరిగణించవలసిందనీ ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డును కోరుకున్నాడు. రేపు బోర్డు కార్యవర్గం ఈదరఖాస్తును విచారిస్తుందని అధ్యక్షుడు ముఖర్జీ తెలియజేశారు.

ఈదేశంలో యువకులకు క్రికెట్ లో నిపుణులచేత శిక్షణ ఇప్పించడానికి బోర్డు కృషి చేస్తున్నదనీ, మొదట్లో విదేశీయ శిక్షకులను పిలిపించవలసి వచ్చినా తరవాత దేశంలోనే శిక్షకులు తయారుకాగలరనీ ముఖర్జీ తెలియజేశారు.

ఈ నెల 6,7,8 తేదీలలో బబ్బాయులలో జరిగిన భారత వ్యాయామక్రీడలపోటీలలో స్త్రీలకు ఆంగ్ జాంగ్ పైనల్సు ఫలితం మొదటప్రకటించిన పట్లగా 18ఆ. 8¼ అం. కాదని అది. 17 ఆ. 8¼ అం. అనీ తెలియజేస్తిందని స్టీఫెడిమూజా (బొంబాయి) ఈ దూరాన్ని కొలిచింది.

సాలుకు 3 కోట్లఖరీదు చేసే పశునష్టం

పశుసంపదాభివృద్ధి అవశ్యకత: రాష్ట్ర వైద్యసభలో ప్రముఖుల ఉద్బోధ

మద్రాసు, ఫిబ్రవరి 20 : మన దేశపు పశుసంపదను అభివృద్ధి పరచాలని మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశా ఈ ఉదయం ఇక్కడి జరిగిన పదియవ మద్రాసు రాష్ట్ర పశువైద్య మహాసభను ప్రారంభిస్తూ ప్రజలను ఉద్బోధించారు.

మద్రాసు పశుగణాభివృద్ధిశాఖ డైరెక్టరు డాక్టరు వి ఆర్. రాజగోపాలన్ గారు మహాసభకు అధ్యక్షత వహించారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు డాక్టరు వి యం. అబీముద్దీన్ సభికులకు స్వాగతం చెప్తూ ప్రపంచ ఆహార సమస్య పరిష్కారానికి, పాలు, గ్రుడ్లు మాంసము మొదలగు ఆహార పదార్థాల అధికోత్పత్తి చేస్తూ పశుగణాభివృద్ధి శాఖవారు చేస్తున్న కృషిని వివరించారు. పశువ్యాధుల వలన భారత దేశంలో సంవత్సరానికి దాదాపు మూడు కోట్ల రూపాయల ఖరీదు చేసే పశుసంపత్తి నష్టపడుతున్నదని, పశువ్యాధుల నివారణకు తమ శాఖవారు తీవ్రకృషి చేస్తున్నారని, పంచవర్ష ప్రణాళికలో పశువ్యాధుల నివారణ కార్యక్రమం ఒకటి చేర్చబడడం చాలమంచిదనుకుని వారు అన్నారు. మనకు ఎంతో ముఖ్యమైన పాలను యిచ్చే పశుగణాభివృద్ధి అవసరమనూ వారి పరిణామాన్ని కల్పించాలని, చిన్నకు బయళ్ళను పదిలపరచాలనీ అవసరమని, మన ఆహార ధాన్యాలను పండించే ఆవురతలో పశువులకు ముఖ్యమైన పచ్చిక బయళ్ళను బలిపెట్టరాదనీవారు హెచ్చరించారు.

మాంసముయొక్క లక్షణాలను గురించి తనము, పశుపోషణ, పాలవల మీద ఆధారపడియుంటుంది. తగిన పోషణ లేనిచో మాంసము ఆరోగ్యకరంగా వుండదు. పశువ్యాధులనుపెంచి రిగాపరిశోధనలు జరుపుట చాల అవసరమని వారు చెప్పారు.

కృత్రిమ గర్భధారణ విధానమును అతిజాగ్రత్తగా ప్రయోగించాలనీ లేనిచో అది మంచికంటే కీడుకలిగించునని వారు హెచ్చరించారు

అధ్యక్షోపన్యాసం

పశుగణాభివృద్ధి డైరెక్టరు శ్రీ వి. ఆర్. రాజగోపాలన్, అధ్యక్షోపన్యాసములో ఇల్లా అన్నారు:-"ఆహారోత్పత్తికొరకు చూపుతున్నంత శ్రద్ధను మనము పశుగణాభివృద్ధి గురించి చూపటములేదు. వెంటనే ఫలితములు కనిపించనివి అవుటయే అందుకు కారణమనుకుంటాను. పశుసంపద లేనిచో వ్యవసాయాభివృద్ధికి జరిగే కృషి ఏదీ జయప్రదంకాదు. యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమంక్రింద పశుగణాభివృద్ధిశాఖను కట్టుదిట్టం చేసి ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లను జిల్లాకొక పశుగణాభివృద్ధి ఉద్యోగిని నియమించారు. నివారణ, నిరోధక వైద్యసహాయం లభింపజేయుటకు తాలూకాకొక పశువైద్యశాలను, సంచార వైద్యశాలను ఏర్పాటు చేయదలచాము చేయబలనివని ఎంతో పున్నాధికారి భావంవల్ల అంతిమంచి చేయుటకు సాధ్యం కాలేదు. సుంచిరకాలు పశువుల వృద్ధి అవుటకు మేతమంచిదిగ ఎక్కువగ వుండాలి. ఇండియా వ్యవసాయ ప్రధానమైన దేశమైనా జనాభా పెరుగుదలవల్ల పచ్చిక బైళ్లు తగ్గినాణ్యత పంటలకు ప్రాధాన్యం హెచ్చి వ్యవసాయంలో ఆర్థికస్థితి అవ్యవస్థమైపోయింది. వాకాలములో కడ్డి ఎక్కువగ వుంటుంది. కాని దేవలిలో దొంకదు. కనుక గట్టిగ విత్తనాలు చేసే విధానమును ఆలోచించాలి. గోవర్ధనస్కీము క్రింద ప్రభుత్వం పెరుగూళ్ళ కొండమీద 2400 ఎకరాల అడవిని శేటాయించి యున్నదని అన్నారు.

గవర్నరు సభను ప్రారంభిస్తూ గోపూజచేసే భారతీయులు పశువుల ఎడల దాక్షిణ్యం ఎక్కువగ చూపవలసి వుందని అన్నారు.

మాంసాహారులయిన యూరోపియనులు కూడ కాళాహారులని చెప్పబోతే మనకంటె పశువులంటే దాక్షిణ్యం తోవున్నారు. మనలో నిజాయితీలేని యెడల గోవధని నిషేధించాలని ఎన్ని ధర్మపన్నాలు చెప్పినా, కాపాలు చేసినా ప్రయోజనంలేదు అని కూడా గవర్నరు అన్నారు.

విజయవాడలో క్రీడోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 22: వచ్చే నెలలో ఆంధ్ర వ్యాయామ కళాశాలలో క్రీడోత్సవాలు జరుగనున్నవని తెలుస్తున్నది. ఇందులో హైదరాబాద్, మదరాసు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారు. హోటేలలో వ్యాయామ క్రీడలు, పుస్తకాలు, బాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ మొదలైన ఆటలపోటీలు ఉండగలవు.

కె. టి. ఐ.

ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్

నర్సాపురానికి రాక

నర్సాపురం, ఫిబ్రవరి 19 : ఆంధ్ర విశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారు శ్రీహర్షగోపాలస్వామిగారు నిన్న సాయంకాలము స్థానిక కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి సుబ్బారావు, కార్యదర్శి వై జానకయ్యగారూ శ్రీ పంతులు గారలు వారికి ఘనమైన స్వాగతమిచ్చిరి. గోపాల స్వామిగారు కళాశాల భవనములను, ప్రయోగశాలలను దర్శించిన తర్వాత ఇ. వారాయణగారూ శ్రీ పంతులుగారి అధ్యక్షతన సభ జరిగింది.

తమూరి పాపమ్మదేవి ప్రార్థన పిమ్మట కళాశాల తరపున వి. సుబ్బారావుగారు విద్యార్థుల తరపున శ్రీ రామచంద్రమూర్తి, సత్యబాలకృష్ణమూర్తి గారలు స్వాగతప్రశంసలు సమర్పించారు.

గోపాలస్వామిగారు విద్యార్థుల గురించి మాట్లాడుతూ గత 10 సం॥ కంటే నేటి విద్యార్థుల సంఖ్య వృద్ధి చెందినదనీ భావిపౌరులు కాదగినవిద్యార్థుల జీవితము పై విద్యావిధానములో పరిణయము లేని కారణాలే తక్కువ విద్యావిధానమున విషయములు మార్చి ప్రయోగముచేయుటకోసం దనీ అని అన్నారు మనదేశమందలి పరీక్షా విధానమునకు గల లోపములుగూర్చి పవిస్తరముగా తెలియజేశారు.

అవతి కొలంలో అన్ని విధములా అభివృద్ధిపొందిన కళాశాలను గోపాలస్వామిగారు ప్రశంసించారు. ఆటల పోటీలలో గెలుపొందిన కళాశాల విద్యార్థులకు గోపాలస్వామి గారు బహుమతులు పంచారు.

అధ్యక్షుని తుదిపలుకుతో సభ ముగిసింది. స్వ. వి.

105 ఏళ్ల వృద్ధురాలి జన్మదినోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 20 : పంథానంలో కెల్లా వయోవృద్ధురాలైన దాదీబీకం అనే ఆయన 105 వ జన్మదినోత్సవం పంథానం జరుపుకొన్నది కొడుకులూ, కోడండ్రూ, మనుమలూ మనుమరాండ్రూ, మునిమనుమలూ మునిమనుమరాండ్రతో ఆ ముసలవ్వ కుటుంబం కుటుంబమంతా ఈ పండుగతో కళకళలాడింది.

మానవ పూర్ణాయుస్సు దాటి ఎంతో కాలమైనా ఈ మహా ఇల్లాలు ఇంకా ఆరోగ్యంలో నే ఉన్నది. కంటికి కోడు అవసరం తీసుకుంటూ పొగాకు సేవించడం తప్ప మిగతా పనులన్నీ తానే చూచుకొంటున్నది. పోలీసు ఇన్‌స్పెక్టరు ఉద్యోగంచేసి పింఛను పుచ్చుకొన్న 82 ఏండ్ల కొడుకు-హైదరాబాద్ వద్ద ఈమె ప్రస్తుతం ఉంటున్నది.

రేడియో

మంగళవారం, ఫిబ్రవరి 24 తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 మదరాసు (వి) వరె, 7-30 మదరాసు వరె, 8 ఆంగ్లమున వా॥, 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మదరాసు (ఎ) వరె, 1.40 హిందీలో వా॥, 1.50 తెలుగున వా॥, 2 మదరాసు (వి) వరె. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 2-45 ప్రసార సమాప్తి.

సా॥ 4 ప్రాథమిక పాఠశాలావిద్యార్థులకు 4-30 ప్రసారసమాప్తి, 5-30 సుబ్బలూరి వెంకటరమణమ్మ, రా 50 చదలవాడ సత్యనారాయణ వయోలిన్, 5-10 స్థానిక ప్రకటనలు, జానపదగాన 6-15 సంగీతశిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఘంటసాల వెంకటేశ్వరరావు రికార్డులు, 7-45 నిలయవిద్వాంసులు, 8 సుబ్బలూరి వెంకటరమణమ్మ, 8-30 చదలవాడ సత్యనారాయణ, 9 ఆంగ్లమున వా॥, 9-15 యూనివర్సిటీల మినిస్తిము, 9-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 చిదంబరం యస్. కృష్ణమూర్తిచెట్టియార్ 8 ఆంగ్లమునవార్తలు 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (1 తమిళం) 1 మహిళామండలి 1-30 రికార్డుల సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 రికార్డులు 2 తమిళమున వార్త